సీ. దక్షిణ గంగనాఁ దద్దయునొప్పిన
    గోదావరియు జగదాదియైన
భీమేశ్వరంబును బెడఁగగుచున్న శ్రీ
    పర్వతంబును జూచి యుర్విలోన
ననఘమై శిష్టాగ్రహార భూయిష్ఠమై
    ధరణీసురోత్తమాధ్వరవిధాన
పుణ్యసమృద్ధమై పొలుచువేఁగీదేశ
    విభవంబుఁ జూచుచు విభుఁడు దక్షి

తే. ణాంబురాశితీరంబున కరిగి దురిత
హారియైన కావేరిమహాసముద్ర
సంగమంబున భూసురేశ్వరుల కభిమ
తార్థదానంబుఁజేసి కృతార్థుఁడగుచు.

మహాభారతము. ఆదిపర్వము. అష్టమాశ్వాసము. పద్యము. 139

నన్నయభట్టు తాను బ్రహ్మాండాది నానాపురాణవిజ్ఞాన నిరతుఁడ నని చెప్పుకొనెనుగదా. నన్నయనాఁటికి బ్రహ్మాండపురాణము రచియింపఁ బడి యుండవలెననియు, నద్దానిని నన్నయ చదివియుండవలెననియుఁ జెప్ప వచ్చును. అట్టి బ్రహ్మాండపురాణములోఁ ద్రిలింగదేశ ప్రశంసయున్న యెడల నన్నయభట్టు వేంగీదేశమును, వేంగీదేశవిభవమును వర్ణించి, శ్రీశైల భీమేశ్వరములను మాత్రము పేర్కొని, కాళేశ్వరమును విడిచిపెట్టుట గమనించినయెడల, నతనికాలము నాఁటి కాంధ్రదేశమునకుఁద్రిలింగసంజ్ఞ జనించియుండలేదని నిస్సంశయముగఁ జెప్పవచ్చును. తెలుఁగుదేశము నకుఁ ద్రిలింగనామము చాళుక్యులతరువాత నాంధ్రదేశమును బరిపా లించిన కాకతీయులకాలమున నుద్భవించెననుటకుఁ బదుమూఁడవ, పదు నాల్గవ శతాబ్దములయందలి శాసనములును, సారస్వతమును జెప్పక చెప్పు చున్నవి. ఆకాలమునాఁటి పండితులెవరో త్రిలింగసంబంధమైన ప్రశస్త శ్లోకమును బ్రహ్మాండపురాణములోఁ జేర్చియుందురు. అందుచేతనే కాఁ

బోలు కొందఱు చరిత్రకారులు బ్రహ్మాండ, స్కాందపురాణములు, తస్కర పురాణములని మొగమోటములేకుండఁ జెప్పివైచిరి. ఆవిషయమిచ్చటం దెల్పినందులకుఁ బండితులు నన్ను క్షమింతురుగాక. కెప్టన్-విల్ఫర్డు దొరగారు బ్రహ్మాండ, స్కాందపురాణములను దొంగపురాణములనియు, బూటకపు పురాణములనియుఁ జెప్పిరి.

" Other imposters have had recourse to Scanda, Brahmanda, and Padmapuranas, a great part of which is not at present found, and for that reason, they are called the puranas of thieves and imposters, though the genuineness of such parts as are in common use has never been questioned.

' Asiatic Researches Vol. VIII. P. 252. " Sacred isles in the West" by Captain F. Wilford.

పై దొరగారితో విల్సన్‌దొరగా రేకీభవించి బ్రహ్మాండస్కాంద పురాణములలో నమ్మఁదగని యైతిహాసికవిశేషములెన్నో కలవని చెప్పిరి. వారు బ్రహ్మాండ, స్కాందపురాణములను గూర్చి వ్రాసినవిషయము విపులముగ నిం దిచ్చుచున్నాను.

Date of Skandapurana.

It is informally agreed that the Skandapurana in a collection form has no existence and the fragments in the shape of Samhitas, Khandas, and Mahatmyas, which are affirmed in various parts of India to be portion of purana, present a much more formidable mass of stanzas than even the immense number of which it is said to consist. The most celebrated of its portions in Hindustan is Kasikhanda, a very minute description of the temples of Siva, in or adjacent to Benares, mixed with directions for worshipping Maheswara and a great variety of legends explandory of its merits, and of the holiness of Kasi ; many of them are puerile and uninteresting, but some are of a higher character. The story of Agasthya records probably, in a legendary style, the propagation of Hinduism in the South of India ; and in the history of Divodasa, King of Kasi, we have an embellished of temporary depression of the worship of Siva, even in its metropolis, before the ascendency of the followers of Budha. There is every reason to believe that greater

part of the contents of Kasikhanda anterior to the first attack upon Benares by Mohamad Ghazni.

P. 44. Introduction to
" Vishnupurana " H, H. Wilson.

Date of Brahmandapurana.

Brahmandapurana is usually considered to be in much the same predicament as the Skanda, no longer procurable in a collective body, but represented by a varieties of Khandas, and Mahatmyas, professing to be derived from it. The fecility with which any tract may be thus attached to the nonexistont original, and the advantage that was taken of its absence to compile a variety of unauthentic fragments have given to the Brahmanda, Skanda, and Padma, according to Captain Wilford, the Character of the puranas of thieves and impostors.

P. 54 of preface to
Vishnupurana, H. H. Wilson.

బ్రహ్మాండ, స్కాందపురాణములకంటెను బ్రాచీనమైనది మార్కండేయపురాణము. మొదటి రెండుపురాణములకు సంభవించిన యపవాదము మార్కండేయపురాణమునకుఁ బట్టలేదు. కావునఁ దత్పురాణమునందలి తిలంగపదము, శాసనములందలి తెలుఁగుపదములె త్రిలింగపదముకంటె పూర్వపుపదములనిస్పష్టము. ఈత్రిలింగపదము కాకతీయ రాజ్యకాలమునఁ బ్రభవించి, రెడ్లరాజ్యకాలమున నాంధ్రదేశమున సారస్వతములోను, శాసనములలోను బహుళవ్యాప్తినిగాంచెను. తెలుఁగుపదము వేఱు. త్రిలింగపదము వేఱు. రెండింటికిని సంబంధమేమియును లేదు. ఒకదానినుండి రెండవది జనింపలేదు. అదియునుఁగాక నాంధ్రవిషయమున కొక్కదానికె త్రిలింగసంజ్ఞ కలదని యూహింపరాదు. ఆంధ్రరాజులను ద్రిలింగాధిపతులని పిలువఁబడుటలేదు. త్రిపురికాలచుర్యరాజవంశజులకుఁ ద్రిలింగాధిపతులన్న పేరుగలదు. ఆవిషయము నిచ్చటఁ జర్చించెదను.

కాలచుర్యులు త్రిలింగాధిపతులా ?

పదియవశతాబ్దారంభమునఁ గాలచుర్యప్రభువులలో నొక్కఁడగు మొదటియువరాజ దేవుఁడు బలదర్పశౌర్యములచేఁ బ్రఖ్యాతినిగాంచి

దక్షిణహిందూదేశమందలి కుంతల, కొంకణ పాండ్య, కర్ణాట, ఆంధ్ర
సింహళ రాజ్యాధిపతులను పరమోత్కృష్టయుద్ధములో జయించెనని, రాజశే
ఖరమహాకవి రచించిన విద్ధసాలభంజికయను నాటకములోఁగలదు ఈసం
దర్భమునరాజశేఖరకవి వ్రాసిన యొకశ్లోకము నుదాహరించుచున్నాను

శ్లో॥ కర్ణాటీ యుద్ధతంత్రే చతురతరమతిః సింహళః సింహకర్తా
పాండ్యశ్చండాసియష్టి ర్మరళపరివృఢః కార్ముకప్రౌఢవాహః
ఆంధ్రో నీరంధ్రసారః సమరభువిసురః కుంతలః కుంతలేశః
కించాన్యేకొంకణాద్యా అపినరపతయః సంశ్రితా సంఘవృత్తిమ్॥

చతుర్థాంకము

రాజశేఖరుఁ డీనాటకమును క్రీ. శ. 935 సంవత్సరప్రాంతము
రచియించియుండెనని మిరాషీపండితుఁడు నిర్ణయించెను.[17] ఆనాటకము
నకు నాయకుఁడైన యువరాజదేవుఁడు త్రిలింగాధిపతియని రెండుచోట్ల
నాటకమధ్యమందు వర్ణింపఁబడెను.

(1) (నేపథ్యే) జయజయ త్రిలింగాధిపతే సుఖాయ మాధ్యంది
సంధ్యాభవతు భవతః।.........ప్రథమాంకము.

(2) (తతః ప్రవిశతి భాగురాయణో దూతశ్చ)—

ఉభౌ: జయతు త్రిలింగాధిపోదేవః॥ చతుర్థాంకము. ఈనాట
మును శ్రీ జనమంచి వెంకట్రామయ్యగా రాంధ్రీకరించినారు. వా
పై భాగములకిచ్చిన భాషాంతరీకరణ మీదిగువ నిచ్చుచున్నాఁడను.

(తెరలో)

(1) జయజయ త్రిలింగదేశాధీశ్వరా! దేవరవారికీ మధ్యందినసంధ
సుఖదాయిని యగుఁగాక!

(2) ......(తరువాత భాగురాయణుఁడును దూతయుఁ బ్రవేశిం
చున్నారు.)

---

* 17. The 'Viddhasalabhanjika' K. B. Pathak Commemor
tion Volume P. 364. Prof. V. V. Mirashi.

ఉభయులు: త్రిలింగాధిపతులైన దేవరకు జయము.[18]

ప్రాచీనహిందూదేశ చరిత్రయందుఁ త్రికళింగాధిపతులని బిరుదుగలవారు, కాలచురి వంశ్యులగు చేదిదేశపురాజులును, కళింగదేశము నేలిన గంగవంశరాజన్యులును, కటకము నేలిన సోమవంశీయులగు నరపతులును మాత్రమె. కాఁబట్టి కాలచురివంశజుఁడగు యువరాజదేవునకు నుఁ త్రికళింగాధిపతియన్న బిరుదే యుండనోపుననియుఁ త్రిలింగాధిపతి యన్న బిరుదు లేఖకుని పొరపాటయి యుండవచ్చుననియుఁ బరిశోధకుల యభిప్రాయమై యున్నది.[19]

కాలచుర్యులకుఁ త్రిలింగాధిపతులన్న బిరుదాంకము సంశయోపేతమని తెలిసికొన్నప్పుడు పదియవశతాబ్దమునందుండియుఁ త్రిలింగపదము వ్యాప్తియందుండెనని చెప్పుటకు వీలు లేదుగదా. ఒకవేళ వాదముకొఱకు వారికాబిరుదు గలదని యొప్పుకొన్నను, ఆంధ్రదేశము నేలని త్రిలింగాధిపతులవలన నాంధ్రదేశమునకుఁ త్రిలింగాభిధానము గల్గిన దనియుఁ త్రిలింగమునుండియే తెలుఁగుపదముద్భవించెననియుఁ జెప్పఁ బూనుట నేలవిడిచి సాము జేయుటవంటిది.

త్రికళింగమునుండి తెలుగుపుట్టెనా?

"ఈత్రికళింగము జనసామాన్యముచే నుచ్చరింపఁబడుచున్నప్పుడు కొంతకాలము జరుగునప్పటికి 'క' లోపించి త్రిలింగపదమే వ్యవహారములోనికి వచ్చియుండును. విదేశస్థులును త్రిలింగమనియే వ్యవహరించియుండిరి. త్రిలింగపదము వ్యవహారమునకువచ్చి యభ్యాసపడి దేశమున నాటుకొన్నతర్వాతఁ త్రికళింగపదము జనులనుడులనుండి తొలఁగిపోయి

18. ఈవిద్ధసాలభంజిక సంస్కృతనాటకమును, దాని యాంధ్రభాషాంతరీకరణమును దెప్పించి యిచ్చిన శ్రీ ఈయుణ్ణి వేంకటవీరరాఘవాచార్యులు,ఎం.,ఎ. గారికిఁ గృతజ్ఞుఁడను.

* 19. Yuvarajadeva I of Tripuri.
Annals of Bhandarkar Institute Vol. XI. P. 361-373.

శాసనములందు మాత్రమె నిలిచియుండును. తరువాత నీదేశమును పాలించినవారిలో శైవమతస్థులయిన కడపటిపల్లవులకాలముననో, కాకతీయులకాలముననో, మొదటిచాళుక్యులకాలముననో త్రిలింగపదము మిక్కిలి ప్రాచీనమైనదైనట్లుగఁ బ్రయత్నములు చేయఁబడియుండును. అయినను క్రీస్తుశకము రెండవశతాబ్దమునందుండిన టాలెమీ యనునాతఁడు త్రిలింగమని పేర్కొనియున్నాఁడు. త్రికళింగమనుటకు త్రిలింగ మని యుండవచ్చును. దీనినంతయును బట్టిచూడఁగా కళింగమును బట్టియె యాంధ్రదేశమునకు త్రిలింగమను పేరువచ్చినదనియే సముచితమనితోఁచుచున్నది" అని కీర్తిశేషుఁడైన ఆంధ్రచరిత్రచతురాననుఁడు ఆంధ్రులచరిత్ర ప్రథమభాగమున వ్రాసియున్నాఁడు[20] ఇట్టి యభిప్రాయమునే శ్రీ జయపురసంస్థానాధీశ్వరులు శ్రీ విక్రమదేవవర్మగారు వెలిబుచ్చియున్నారు.

"మగధదేశీయుఁడును గుప్తవంశీయుఁడును నయిన భవదేవగుప్తుఁడు త్రికళింగాధిపతియని బిరుదమునుగొనియున్నట్లు క్రీ. శ. పంచమ శతాబ్దపు శాసనములలోఁ గొన్నిటియందుఁ గనఁబడుచుండుటవలనను, ఉత్కళింగము (మీఁదికళింగము), మధ్యకళింగము (నడిమికళింగము), తలకళింగము (క్రిందికళింగము) అను నామములవ్యవహారమువలనను గళింగము కొంతకాలమైనతర్వాత మూఁడుభాగములుగలదయి యుండెను. భవదేవగుప్తుఁడు సమగ్రకళింగమును శాసింపకున్నను, గొంతభాగమును మాత్రము శాసించుచుఁ ద్రికళింగాధిపతి బిరుదమును గ్రహించి యుండనోపు. బిరుదము లత్యుక్తిపూర్ణములుగదా.

ఉత్కళింగమే యుత్కలముగాను, తలకళింగమే తెలుంగుగాను మారినదని కొందఱ యభిప్రాయము. అట్టి యభిప్రాయ మగ్రాహ్యము గాదు. కాళిదాసునికాలమునకుముందే యుత్కళింగ ముత్కలమై యుండును. కనుకనే యాయన మధ్యకళింగమునే కళింగమని నిశ్చయించుకొని దానికిని వంగదేశమునకును నడుమ నుత్కలమున్నట్లు వచించెను.

20. ఆంధ్రులచరిత్ర ప్రథమభాగము. పుటలు. 27. 28.

త్రిలింగమధ్యస్థితకారణమువలనఁ దెలుంగయ్యెనను నూహాధరితహృదయములందుఁ దలకళింగమే తెలుంగయ్యెనను నూహము చోటు నొందకున్నను, మొదటి యూహముకంటె రెండవ యూహమే యధికతరయుక్తియుక్తము. చెప్పంబడుచున్న మూఁడు లింగములును సృష్ట్యాది సంభవములుగాని యేకకాలప్రతిష్ఠితములుగాని కావనుట నిక్కము. ఆలింగముల ప్రతిష్ఠలకు మునుపు తన్మధ్యదేశము నామశూన్యముగ నుండెననుట యసమంజసము. మఱియుఁ బదములు మాఱునపుడు వర్ణాగమ వర్ణలోపవర్ణవ్యత్యయములు బహుళములు. కాఁబట్టి తల కళింగమే తెలుంగయ్యెనని నానమ్మిక." [21]

పైయిద్దఱ యభిప్రాయములకును మూలము ఎలియట్‌దొర (Sir walter Elliot) తాను వ్రాసిన 'దక్షిణహిందూదేశపునాణెములు'అను గ్రంథములోని యీదిగువవాక్య మని నాకుఁదోఁచుచున్నది.

"త్రికళింగము జనసామాన్యమునోటఁబడి త్రిలింగమయ్యెను. ఆత్రిలింగపదమునుండియే యాంధ్రవ్యాకరణకర్తలు తెలుఁగుపదోత్పత్తిని గల్పించిరి."

" Trikalinga by an obvious eclipse may easily pass colloqnially into Trilinga, a form from which native grammarians have deduced the modern name of the Telugu dialect."

Foot note 4. Coins of Southern India P. 11.

చరిత్రచతురాననుఁడును బండితప్రభువును వ్రాసినవాక్యములు త్రోసిరాజని చెప్పుటకు సాహసించుచున్నాను. త్రిలింగపదమునుండి తెలుఁగుపదముదయించదని చెప్పిన పండితప్రభునితీర్పు న్యాయసమ్మతము. త్రికళింగము తెలకళింగమునుండి తెలుఁగుద్భవించెనని చేసిన నిర్ణయ మాదరణీయముగాదు. ఏల ?

(1) త్రికళింగమనునది ఇప్పటి విశాఖపట్టణ మండలము, ఓఢ్రరాష్ట్రములోఁజేరిన గంజాముమండలములోని తెలుఁగుభాగమునకును సరివచ్చును. ఈభాగమునకే కళింగమనియొకి నామము శాసనము

---

21 కళింగసంచికలోని కళింగదేశ [illegible] వ్యాసము.

లలోను, ఆంధ్రసారస్వతమునందును గలదు. ఈభాగమునె వేంగీ చాళుక్యులును, కాకతీయులును, రెడ్లును జయించి తెలుఁగుదేశములోఁ గలిపివేసిరి. ఆభూభాగమునకుఁ ద్రికళింగమనియుఁ గళింగమనియు నామాంతరములుండుటచేతను, దెలుఁగుదేశము వేరనియుఁ ద్రికళింగ, కళింగదేశములు విషయాంతరములని దెలిసియున్నప్పుడును, ద్రికళింగ, కళింగపదములనుండి తెలుఁగుపదముద్భవించియుండలేదని సులభముగా గ్రహించుకొనవచ్చును. గోదావరీనది మొదలుకొని, మిగిలిన దక్షిణ, పశ్చిమాంధ్రదేశమునకెప్పుడును గళింగమనిగాని, త్రికళింగమనిగాని నామములు లేవు. త్రికళింగ, కళింగపదములు వ్యవహారమునందున్న కాలముననే, తెలుఁగు, తెనుఁగుపదములు వ్యాప్తియందుండెను. కావున, తెలకళింగము, త్రికళింగము నను పదములకును, దెలుఁగుపదమునకును సంబంధమేమియును లేదు.

(2) దేశనామమునుబట్టి దేశభాషకు నామముగలుగదు. రాష్ట్రవాసుల నామముననుసరించి, రాష్ట్రభాషకును, రాష్ట్రమునకును పేర్లు కలుగుట సర్వజనవిదితము. దేశనామమైన త్రికళింగము ననుసరించి, దేశభాషయైన తెలుఁగుపుట్టినదని చెప్పుట ధర్మముకాదు.

(3) తెలుఁగుదేశములో నంతర్భాగము త్రిలింగము, త్రిలింగములో నంతర్భాగము త్రికళింగము, లేక కళింగము. త్రికళింగమునుండి కాని, త్రిలింగమునుండిగాని, తెలుఁ గుద్భవించెనని చెప్పుట తగనిపని. త్రికళింగదేశమునందును, కళింగదేశమునందును దెలుఁగుభాషయే, తొమ్మిదియవ శతాబ్దమునుండి మాతృభాషగానుండెను. మనదురదృష్టముచేఁ ద్రికళింగము, కళింగదేశములోని కొంతభూభాగమును, ఓఢ్రుల హస్తగతమైపోయినవి. త్రికళింగమునుండి త్రిలింగము, త్రిలింగమునుండి తెలుఁగుపదములు కలుగలేదు.

తిర్లింగము—త్రిలింగము—తెలుఁగు.

శ్రీ గోశవర్తి రామదాసుపంతులుగారు దాణార్ణవుని కుమారుఁ

నైన యింద్రవర్మపుర్లి తామ్రశాసనమును బ్రకటించి, శాసనప్రతిగ్రహీత యైన భవదత్తశర్మ తిఁలింగివాస్తవ్యుఁడని యుండుటఁజూచి, యీ తిరిలింగమే త్రిలింగమని యూహించిరి. ఈశాసనము క్రీ. శ. అయిదవ శతాబ్దమునాఁటిది.[22] ఆశాసనములోని భవదత్తశర్మనుగూర్చి వ్రాసియున్న భాగము నీక్రింద నిచ్చుచున్నాను.

"కౌశికసగోత్రాయ...సబ్రహ్మచారిణే తిరిలింగ
వాస్తవ్యాయ వేదవేదాంగపారంగాయ, భవదత్త
శర్మణే సమ్ప్రదేవం విదిత్వా..."

తిరిలింగవాస్తవ్యాయ యను పదమునకు వారు తిరిలింగదేశవాస్తవ్యుఁడని యర్థమును జెప్పి, తిరిలింగమే, త్రిలింగపదమునకుఁ బూర్వరూపమని శాసించిరి. ఈతిఁరిలింగపదము నీవిధమున విభజించిరి. తిఁరిలి+ంగయని పదవిభాగమును జేసి యందులోని +ంగ యను ప్రత్యయాంతము బహువచనమును స్ఫురింపఁజేయుననియుఁ దిరిలి యేకవచనమగు నొక ప్రజానామధేయమనియు వారు వక్కాణించిరి. 'తిఁరిలి' యను పదమున కర్థము తెలియదనియు, నాపదమునకు వ్యుత్పత్త్యర్థము నన్వేషింపవలసియున్నదని చెప్పి, 'తిరిలి' యనుపదము 'తెల్ల' 'త్రిల్లి' 'తెలి' యను పదములకుఁ బూర్వరూపమని చెప్పిరి. 'తిరిలి' యనఁగా తెలివి, బుద్ధి, ప్రకాశమని యర్థమిచ్చుచున్నదని స్పష్టపఱచి, తిఁరిలింగమనఁగాఁ బండితులయొక్కయు, బుద్ధిమంతులయొక్కయు, నివాసభూమి యని తేల్చివేసిరి. ఈతిఁరిలింగపదమునుండియే, తెలుఁగుపద ముద్భవించెనని చెప్పి, వీరు చెప్పిన సిద్ధాంతమునకు గుడికి బారెడెచ్చుతగ్గుగ, గ్రియరుసన్ (Grierson) పండితుఁడు తెలుఁగుపదోత్పత్తినిగూర్చి, చెప్పినదానితో సరిపోవునని సమాధానము చెప్పుకొనిరి. రామదాసుగారు తిరిలింగమనునది గ్రామనామమో దేశనామమో గ్రహింపక

* 22. (1) Purle plates of Indravarma, son of Danarnava Epigraphica Indica Vol. XIV. P. 300.
(2) Indian Antiquary Vol. LIV. P. 221-227.

పోవుటయే దీనికిఁ గారణము. తిరిలింగవాస్తవ్యుఁడను పదమున కర్థము, తిరిలింగగ్రామవాసి యనియే యర్థముకాని, తిరిలింగదేశస్థుఁడని యర్థము చెప్పుట తగదు. అట్టి తిర్లింగ, తిరిలింగగ్రామములు గంజాము మండలములో నున్నవి. చిక్కాలిగ్రామసమీపమున నొక తిర్లింగిగ్రామమున్నది. ఆగ్రామమునందు పూర్వగాంగులకు సంబంధించిన శాసనమునొకదానిని సత్యనారాయణరాజగురుగారు ఆంధ్రేతిహాస పరిశోధక మండలివారి త్రైమాసికపత్త్రికలోఁ బ్రకటించిరి.[23]

ఈ ఇంద్రవర్మ దానము చేసిన గ్రామములు గంజాము మండలములోనివి, దానప్రతిగ్రహీత లందఱును గంజాముమండలములోనివారె. భవదత్తశర్మ తెలుఁగుదేశవాస్తవ్యుఁడు కాఁడు. తిరిలింగగ్రామ వాస్తవ్యుఁడై యుండనోపు. తిరిలింగమను గ్రామములు కనఁబడనప్పుడుకదా, ఆతిరిలింగము గ్రామమో దేశమో యని పరిశోధింపవలసి యుండును. కావున శ్రీ రామదాసుపంతులుగారి తిరిలింగ—తెలుఁగువాదమును త్రోసిరాజనవలసి వచ్చినది.

మఱికొన్ని వ్యుత్పత్తులు.

ఆధునికులలోఁ దెలుఁగు పదోత్పత్తినిగూర్చి కల్గిన భిన్నాభిప్రాయములఁ గొన్నిటి నిచ్చుచున్నాను. ఈ యభిప్రాయములకుఁ బ్రాదు బొంగరము లేదు. కాని వారి వారి యనుపమేయవైదుష్యము గొనియాడవలసి యున్నది.

1. ఆంధ్రులు తెలివాహనదీ ప్రాంతమునుండి వచ్చినవారగుటచేత భాషకుఁ దెలుఁగుపేరు వచ్చినది.

2. తెల+ంగ అను పదమును బ్రత్యయమును గలసి, తెలంగ యయినదనియుఁ దెలుఁగుశబ్దమునకుఁ దెల్లనివారనియుఁ దేటగానుండు పదముల భాషయనియుఁ బేరు వచ్చినది.

---

* 23. Tirlingi Copper plate grant. A. H. R. S. Journal Vol. III. Part I. Page 54-56.

3. తేనెవంటి భాషకావున, తెనుఁగయ్యెనని కొందఱి యభిప్రాయము.

4. తెనుఁగుపదము, తేన్ + ఉన్ + ంగ్ + ఉ అని విభజింపఁబడి, తెన్నునమండువారి భాషయని తెలుపఁబడినది.

5. తిలలు పండు దేశము గాఁబట్టి దేశమునకుఁ దెలుఁగు దేశమని పేరువచ్చెను. భాషకు నాపేరే కల్గెను.

పైనుదాహరించిన వ్యుత్పత్తులు గమనించినయెడల వీనికొక త్రోవయుఁ దెన్నును గనఁబడునట్లు లేదు. ఎవరిబుద్ధికిఁ దోఁచినట్లు వారు తెలుఁగుపదమును ఖండించి, యక్షరమున కొక యర్థమును గల్పించుచు వచ్చిరి. ఈయవస్థలె కర్ణాటకులును, తమిళులును బడుచున్నారు. కర్ణాట పదోత్పత్తినిగూర్చియిట్టి వాదప్రతివాదములు కర్ణాట సాహిత్య పత్రికలలో నింకను జరుగుచునే యున్నవి. అవి యన్నియుఁ జెప్పుట నిచ్చట నప్రస్తుతమని విడుచుచున్నాను.

తెలుఁగు—తెనుఁగు.

తెలుఁగు శబ్దమునకు రూపాంతరమె తెనుఁగు. లవర్ణలోపము నవర్ణాగమముగల పదములు తెలుఁగుభాషలోఁ జాలఁగలవు. కొన్నిటి నుదాహరించెదను. ఈమార్పు స్వరవ్యత్యయమువలననే కల్గినది.

తోల - తోన

తోలకు - తోనకు

ములుఁగు - మునుఁగు

గోలుఁగు - గోనుగు.

ప్రాకృతభాషలో సంస్కృతపదములోని లకారము నకారముగను, నకారము లకారముగను మాఱునని ప్రాకృతభాషావేత్తలు చెప్పుదురు. తెలుఁగు తెనుఁగుగా మాఱుట చుట్టి స్వరవ్యత్యయమువలనఁ గలిగినదని నాయభిప్రాయము. తెలుఁగుపదము వేఱు, తెనుఁగుపదము వేఱు ననుకొని, తెనుఁగుపదమునకుఁ గూడ వ్యుత్పత్తులకై వెదకుట వెఱ్ఱిపని.

తెలుఁగుపదోత్పత్తినిగూర్చి సత్యమైన చరిత్రాంశము.

తిలంగులను జనులకు నివాసభూమి గావున, నీదేశమునకుఁ దెలుఁగు దేశమనియు, వారు మాట్లాడెడి భాషగావున భాషకుఁ దెలుంగు భాషయనియు నామములు పరిఢవిల్లెనని యూహించుటే ధర్మమని నా యభిప్రాయము. ఈతిలంగ పదమేమో యనుకొని త్రిలింగపదమే చెవినిబడుట యలవాటుగాఁగల మన పండితులు, తెలుఁగులిపిలో నచ్చు కాఁబడిన సంస్కృత మార్కండేయ పురాణములో నెట్లు తిలంగపదము త్రిలింగపదముగా దిద్దినారో చదువరులకుఁ జూపుచున్నాను.

సంస్కృతప్రతిలో శ్లోకము.

తిలఙ్గా కుఞ్జర దరీ కచ్ఛవాసాశ్చయేజనాః
తామ్రపర్ణీతథా కుక్షిరితి కూర్మస్య దక్షిణః.

తెలుఁగుప్రతిలో శ్లోకము.

త్రిలిఙ్గాః కుఞ్జరదరీ కచ్ఛవాసాశ్చయే జనాః
తామ్రపర్ణీతథా కుక్షిరితి కూర్మస్య దక్షిణః.

తెలుఁగు మార్కండేయపురాణ ప్రతి.
ముద్రితము క్రీ. శ. 1876.

తెలుఁగాణము—తెలింగానా.

తెలుఁగు దేశములోఁ గొంత భూభాగమునకుఁ దెలుగాణమను పేరుగలదు. అది యిప్పటి నైజాము ప్రభుత్వములోఁ జేరిన హైదరాబాదు సంస్థానము నందలి తెలుఁగుభాగమునకు నామము. పదునేనవ శతాబ్దాంతమునందుండిన వెన్నెలకంటిసూరనకవి తాను రచించిన విష్ణుపురాణములోఁ దెలుగాణ ప్రశంసను దెచ్చెను. విష్ణుపురాణకృతి పతియైన రాఘవరెడ్డియు నాతని జనకుఁడగు బసవరెడ్డియు నుదయగిరి రాజ్యపరిపాలకులుగా నుండిరి. వీరిలో బసవరెడ్డి తెలుగాణ భూములఁ గల మన్నెవారిని గెల్చినట్లు తెలియుచున్నది.

సీ. కటకాధి పతియైన గజపతిరాజుచేఁ
బ్రతిలేని పల్లకిపదవినొందె
మహిమచేఁ గర్ణాట మండలాధిపుచేతఁ
గడలేని రాజ్యభాగములు గాంచెఁ
బ్రౌఢ పౌరుషమున రాజిల్లి మెఱయుఁగా
మలక వజీర్ల కుమ్మలికఁ జేసెఁ
దెలుఁగాణ భూములఁ గలమన్నె వారిచే
బలవంతమునను గప్పములు గొనియెఁ
గీ. జాటు ధాటీ నిరాఘాట ఘోటకావ
ళీఖురోద్ధూతనిబిడధూళీవిలిప్త
మండితాశాంగనాకుచమండలుండు
బాహుబలశాలి తిమ్మయ బసవవిభుఁడు.

క్రీ. శ. 1510 సంవత్సరమునాఁటి ప్రతాపరుద్రగజపతి వెలిచర్ల శాసనములోఁ దెలుంగాణ ప్రశంస కలదు. ప్రతాపరుద్ర గజపతి తె లుంగాణదుర్గములను జయించెనని యీశాసనములోని యీశ్లోకము వలన స్పష్టపడుచున్నది.

సభాపతి ర్దక్షిణ భూమిపాలాన్ విజిత్య విశ్రాణనపారిజాతః
అనన్యసాధారణసాహస శ్రీర్జగ్రాహ పశ్చాత్త్రైలుంగాణదుర్గాన్॥ 24

మహమ్మదీయచరిత్రకారులు తెలుఁగుదేశమునకుఁ దిలంగదే మనియుఁ దెలుఁగాణమునకుఁ దిలింగాణమనియుఁ దలింగాణమనియు పేర్లిడిరి. కొందఱు పోర్చుగీసు చరిత్రకారులు తెలుఁగుదేశమునకు దెలింగుదేశమనియుఁ దెలుఁగువారికిఁ దలింగులనియుఁ బేర్లిడిరి.

తెలుఁగుపదమునకు వ్యుత్పత్తి గల్పించుట కానిపని.

శ్రీ రామదాసుపంతులుగారు త్రిలింగపదమున కర్థము వ్రాయ నప్పుడు తామిచ్చిన యర్థముతో గ్రియర్సన్ (Grierson) పండిత

24. వెలిచెర్లశాసనము-భారతి. ధాత సం॥ శ్రావణమాసము. శ్రీవంగోలు వెంక రంగయ్యగారు.

దేశీభవించెనని సెలవిచ్చిరి. కాని యీపండితుఁడు వ్యుత్పత్త్యర్థముల కంతు లేదని చెప్పి, యట్టి విచారణసమంజసము కాదని వక్కాణించెను. ఈయన, తెలుఁగుపదము త్రిలింగపదభవము కాదని యొప్పుకొనును. త్రికళింగమునుండి తెలుఁగు కలిగెనను వాదము నాదరింపఁడు. త్రిలింగపదము ప్రాకృతములోఁ దెలింగపదమై యుండునని తలంచెను. తెలింగపదము తెలశబ్దముపై 'ంగ' లేక 'ంగ్' ప్రత్యయము చేర్చినచోఁ దెలింగమయ్యెనని యూహించి, యీ తెలిశబ్దమునకర్థముగాని, వ్యుత్పత్తినిగాని కల్పించుట కర్జము కాదని వదలివేసెను. వారు వ్రాసినవిషయ మాంగ్లేయ భాషలో నీదిగువ నిచ్చుచున్నాను.

" The people themselves call their language Telugu or Tenugu This word is generally supposed to be a corruption of Sanskrit Trilinga. It is explained as meaning the country of three lingas and a tradition is quoted according to which, Siva, in the form of Linga descended upon the three mountains and that these boundaries marked the boundaries of the Telugu Country. In favour of this derivation, other forms of the word such as Telunga, Telinga and Tenunga are urged. It is pointed out that Trilinga, in the form of Trilinga appeared in Ptolemy, as the name of a locality in the east of the Ganges. Other scholars compare Trilinga, with other local names mentioned by Pliny, such as 'Bolingae, Maccolingae, and Modogalingae. The latter name is given as that of an island in the Ganges. Mr. L. D. Campbell, in the Introduction to Telugu grammar, suggested that Modogalingam may be explained as a Telugu translation of Trilingam and compared the first part of the word 'modaga' with 'muduga,' a poetical form of Telugu 'mudu,' three. Bishop Caldwell on the other hand explained 'Modogalingam' as representing a Telugu Mudugalingam, the three Kalingas, a local name which appears in Sanskrit inscriptions and one of the Puranas. Kalinga appears in the Asoka inscriptions and in the form of 'Kling' it has been in the Malay country the common word for the people of continental India.

All these derivations are based on the supposition that Trilinga and not Telugu is the original form of the word. This supposition is however just as impossible as the derivation Tamil from Dravida. The old Aryan name of the Telugu country seems to be 'Andhra'

and replacing of this term by Trilinga seems to be due to the adaptation of a Telugu word. Such a word could probably only be borrowed through the medium of a Prakrit dialect, and in the Prakrit, we must suppose the form to have been Telinga. It seems probable that the base of this word is 'Teli' and 'nga' or 'gu' is the common dravidian formative element. At all events, the derivation from Trilinga is so uncertain that it cannot be safely adopted. A base 'Teli' occurs in Telugu, 'Teli' bright; Teliyuta, to perceive. But it could not be safe to urge such an etymology. Telugu pandits commonly state Tenugu to be the proper form of the word and explain this as the 'mellifluous language' from 'Tene,' honey.

Under such circumstances, I think we had better follow the opinion held by C. P. Brown, who rejected all etymologies of the word which had hitherto been brought forward and regarded the word as not derived from any known root.

యథార్థ నవ్య సాహిత్య పరిషత్తృతీయ సమావేశము:—మదరాసు.

అధ్యక్షోపన్యాసము.

బెజవాడ రామచంద్రారెడ్డిగారు. బి. ఏ.సి.బి.ఇ.

ఈ సభ కధ్యక్షుఁడనుగా నుండ సాహసించినందులకు నన్ను మన్నింపవలయును. పండితులు, వైయాకరణులు, కవులు, విమర్శకులు ఆంధ్రవాణీయుపాసకు లింకుండ నుపన్యసింపఁబూనుటకు ధైర్యమువలయును. తప్పులున్నను సవరించుటకును, సమర్థించుటకును మీ రందఱుందురను నమ్మకముచే నే నిందులకియ్యకొంటిని. ఈ సభాసమావేశకులతో నే నెంతదూరము నచ్చఁజెప్పినను దప్పించుకొన వలనుపడదయ్యెను. మేము పట్టుదలతో నెంతసేపు వాదించుకొన్నను, నా పట్టువదలెను, వారి తలఁపే గెలిచెను.

ఈ యొప్పందలకుఁ బూర్వ మీ సమావేశపు నామకరణమును గుఱించి నాయుద్దేశమును దెల్పితిని. ఆంధ్రసాహిత్యపరిషత్తొకటి యేర్పడియేయుండెను. నవ్యసాహిత్యపరిషత్తు మఱియొకటి బాల్యకోమలముతో నలరారుచుండెను. ఈ రెండింటిని మించి "యథార్థ" శబ్దముతో నింకొకటి యేర్పడుట యందలి యథార్థమెద్దియని తెలియఁగోరితిని. "నవ్యసాహిత్యపరిష"త్తొకటియుండుట మిథ్యకాదని యందఱెఱుఁగుదుము. దానిని మిథ్యయొనర్చు ప్రయత్నమును మన మొనర్పవలసిన యవసరము నాకుఁ దోఁచదంటిని. అదియుండుట యథార్థముగానిచో మన సమావేశమునకే యవకాశముండదని తెల్పితిని. అంతట వారు పేరుననున్న యంతరార్థమును దెలియఁజెప్పిరి. పేరునందు సవరణము గావలసినదను నాయభిప్రాయముతో వారేకీభవించినందున, నే నీనాఁడు మీ యెదుటనుండుటకు సమ్మతించితిని. ఈ యాత్మకథావివరణమును

మన్నించి, నాపలుకులను బాటింపవలయుననివేఁడువాఁడ. నవ్యసాహిత్యపరిషత్తుతో మనమేకీభవింపక పోవచ్చు, వారియాదర్శములనువిమర్శింపవచ్చుఁ, గానివారికి పరిహాసమని తోఁచునట్లు వారిపేరును మనమనుకరించుటలో గౌరవము గాంచలేకున్నాను. నవ్యతకు అధికారి నీవా నేనా యను తగవు పెంచుకొనుట మనకు తగవుకాదు. భాషదెలిసి నూతనసమావేశములను సంఘములను నిర్మించుకొను శక్తిగల మనకు అనుకరణదోషములేని ప్రత్యేకనామకరణమును మనసభకుఁగావించుటకు శక్తియొంచులకు లేక పోవలయును? ప్రతిపక్షులను పరిహసించినచో మన యాదర్శమగు సాహిత్యముద్ధరింపఁబడఁగలదా ? కావున, ఆంధ్రసాహిత్యపరిషత్తునకుఁ బ్రత్యేకముగను, నవ్యసాహిత్యపరిషత్తునకు వ్యతిరేకముగను మన సమావేశములు వర్ధిల్లవలయుననుకోరిక మనకున్నచో వేఱొక పేరిడవలయును. అనేక కృతికన్యలఁగన్న కవులకిది సుకరమే.

మన వాఙ్మయమును పరిరక్షించుకొను నుపాయములను వెదకుటకే మనమిట సమావేశమైతిమి. గ్రామ్యభాషయనియు, వాడుకభాషయనియు, వ్యావహారికభాషయనియు, క్రొత్తపేరులతో భాషాప్రపంచమున విచిత్రప్రచారము రెండు మూఁడు దశాబ్దములుగ జరుగుచుండుటయు, నిటీవల నవ్యసాహిత్యముగా ప్రభవిల్లుటయుఁ, బండితులెల్లరును దెలిసినదే. ఈవిచిత్రప్రచారము వారివిమర్శనలకు గుఱియైనదే; వారి యఖండఖండనలకు లోఁబడినదే. ఇప్పుడీసమావేశమునఁ గ్రొత్తగ విమర్శించునదేదియును లేదు. నూతనముగ ప్రబోధించునదియును లేదు. ప్రాఁతమాటలను జ్ఞప్తికిఁదెచ్చుకొనుటయు, క్రొత్తనామరూపములతో వర్ధమానమగు నీబూరుగలు గాచెడి ఫలములకలరూపును వాఙ్మయప్రపంచమునకు విదితమొనర్చుటయు మనయుద్దేశము. నిష్ఫలమగు నీశాల్మలి సాయుజ్యదోషమున సాహిత్యభూమినుండి సారమునుబీల్చి, అమృతఫలప్రదాయకభూజముల తేజమును రాజిల్లనీయదేమోయని భయపడవలసిన కాల మాసన్నమగుచున్నది. ఈనాఁటి తెలుఁగుపత్రికలలోను, కథల

పుస్తకములలోను, బడిబాలుర పాఠ్యగ్రంథములలోను ఈనవ్యసాహిత్యలత అంకురమేర్పఱచుకొని, పెరుగుచు, విరివియగుచు బాహాటమై బ్రహ్మాండమైపోవుచున్నట్లు ప్రత్యక్షముగఁ గనుచు వినుచు నున్నారముగాన జాగ్రత్తపడవలసివచ్చినది. దివ్యభాషాభూషణములఁదాల్చుటకు నోఁచుకొనని పామరజనుల నాశ్రయముగాఁగొని శోభించు నీనవ్యకవితాలత ప్రాకుచుఁ బ్రసిద్ధవాఙ్మణికిరణముల కాంతిని మాటుపఱచుచున్నదేమోయని సంతాపపడవలసివచ్చుచున్నది. సుగంధికుసుమములను ప్రసవింపలేని యీ తీవవ్యాపనము నాఁపివైవ పండితులు ప్రచారమున కాయత్తపడవలసివచ్చినది. ఈవిషయములను వాఙ్మయరక్షకులకు జ్ఞప్తికిఁదెచ్చి హెచ్చరికపఱచుటయే యీసమావేశోద్దేశము.

నిర్దుష్టవాక్యములతో రచనారూపమును బొందిన యుత్కృష్టభావములు సారస్వతమని పెద్దలు నిర్వచించిరి. విమర్శకుఁబూర్వము భావన యేర్పడునుగాన, భావస్థాపమున కర్హమైనరచన పద్యరూపముగనుండుట లెస్సయని తొలుతఁదలంచిరి. అందులకే గద్యమునకుఁ బూర్వము పద్యమేర్పడెను. భావవైదుష్యముగల మహామహుల ప్రథమప్రయత్నములవలన వాఙ్మయవృక్షము శాఖోపశాఖలతో విస్తరిల్లెను. తరువాతివారు ఆ వాఙ్మయఫలములను గ్రహించి వాని సారమునెల్లను అనుభవించుటకై భాషాంతరీకరణ మొనర్చిరి. క్రమక్రమముగ తత్సారాస్వాదనముచే పదనుపడినజిహ్వలు తలకొకమార్గమున నానందించుచు అనేకవిధముల తమ యూహదములకు రసాత్మకమైన రూపులుదీర్చిరి. ఇవియే కావ్యములుగను, ప్రబంధములుగను, నాటకములుగను ఏర్పడెను. పురాణములవతరించెను. ప్రహసనములు, ఖండకావ్యములు, నవలలు, చిన్నకతలు, పెరుగుచువచ్చెను. ఆధ్యాత్మికమునుండి ప్రాపంచికమునకు, అందుండి నాగరకమునకు భావనములు చంక్రమణమొనర్చి, వ్యాప్తిచెంది, యీనాఁటి సారస్వతవైశాల్య మేర్పడినది. చదివెడివారి యుత్సాహముతో

వ్యాప్తికి ముద్రణవిధానము తోడుపడెను. ముద్రణప్రభావమున వార్తాపత్త్రికలు వెల్లుబ్బి భాష కేర్పడియుండిన రససౌష్ఠవములను ప్రతిభావంతులకు సులభమార్గమునసందిచ్చు ప్రయత్నమొనరించెను. కాని యాధునిక భిన్నరుచులవలననేమి భావములనిముడ్చుకొను వ్యవధిలేమివలననేమి సారస్వతము కట్టువదలి కలవరపడఁజొచ్చినది. వేగప్రచలితమై పెరుఁగుచున్న యీనాఁటిప్రపంచమున నిర్దుష్టసారస్వతసారము ననుభవించి యానందింపఁగలవారి సంఖ్యవిరుగుచున్నది. ఈ శీఘ్రపరివర్తనము నాగరకతను చవిఁజూచుచున్న సర్వదేశములందును గలుగుచున్నది. ఇట్టిస్థితియే ఆంధ్రమునకుఁగూడ ఆపాదిల్లినది. సారస్వతమునందు అపరసృష్టికంటె పూర్వసృష్టియే రసవత్తరమైనదనియు, భావభూయిష్ఠమైనదనియు, దాని స్వారస్యమును రక్షించు భారము మనమీఁదఁగూడనున్నదనియు విశ్వసించుచున్నాను.

కాలతరంగములు ప్రచండవేగమున నెడతెగక దొర్లుచునేయున్నవి. కాలమును, సందర్భమును అనుసరించి ప్రపంచమున నియమములు హెచ్చవలసియుండి, వానికనుగుణమైన స్మృతులు, శాసనములు, ఏర్పడుచుండుట లోకానుభవము. మతమునందును మానవప్రవర్తనమునందునువలెనే సారస్వతమునందుఁగూడ శబ్దశాసనములును, నియమావళియును ఏర్పడుచుండెను. ఈపరివర్తనవ్యవధులందు కవులేమి, లేఖకులేమి, తరువాతవచ్చి కవిహృదయము నెఱుంగకయే పరిష్కరింపించి ప్రచురించుచుండిన ముద్రాపకులేమి, కావించినప్రమాదములను ప్రమాణములుగాస్వీకరించి వాదించు సారస్వతప్రచారకులు కొందఱు నియమములతోఁ బెరుఁగుచుండిన తెలుఁగుతెఱవకు స్వేచ్ఛామార్గములఁ ద్రొక్కు చనవు గలుగఁజేసిరి. చేసి, దానిని సమర్థింపఁజొచ్చిరి. గ్రామ్యభాషాభిలాషులు వాడుకభాషాప్రియులైరి. ఈపరిణామపరివర్తనలవలన భాష బాగుపడినదని వాదించువారితో మనకు సమవేదికలేదు. భాష గ్రంథగ్రంథితమైనప్పుడు, తెలుఁగుమండలములన్నింటికిని పరిచితమై

సమగ్రగ్రాహ్యమై ఆదర్శమై యుండవలయును. అటుగాక ఆయామండలవాసు లాయామాండలికములను సారస్వతములోఁ జొనిపి వానిని ప్రమాణములుగా వాడుకొనవలయునని యుపదేశించుటచేఁ గష్టమేర్పడుచున్నది. ఒకమండలములోని వాడుకమాటలింకొక మండలములోఁ గ్రొత్తగనుండుటయు, కొన్నిచోట్లయందు పరిహాసజనకముగ నుండుటయు, అందఱ యనుభవములోనున్నయథార్థమే. ఈవిషయము నీవఱకే పండితులు సంపూర్ణముగ విమర్శించియున్నారు; పునర్విమర్శనము చర్వితచర్వణము కాని, యీవాడుకభాషాప్రాబల్యమునుగూర్చి మరలమరలఁ జింతింపవలసివచ్చినది. వార్తాపత్త్రికలలోను రైలుపుస్తకములలోను ఈభాష విరివియగుచున్నందున సారస్వతముయొక్క నిజరూపము, రసము, ప్రజాసామాన్యమునకు నానాఁటికి దూరమైపోవుచున్నది. అంధులు స్పృశించి నిరూపించుకొనిన గజరూపమువలె ఈనాఁటివాడుకభాష వివిధమండలములలో వివిధమార్గముల నెగడుచున్నది. అదియునుగాక పత్త్రికలును పుస్తకములును ఎక్కువసంఖ్య అమ్ముడుపోవుమండలముల వాడుకభాషను వాడుటచే, తదితరమండలీయులు తమకు క్రొత్తలైనపదముల యర్థమును నేర్చుకొనుటయు వాడుటయు విధియైనది. లేనిచో ఆపత్త్రికల పుస్తకముల ధోరణిని అర్థము చేసికొనుటకు వీలుండదు. ఈయవస్థను దెచ్చిపెట్టినది వాడుకభాషావాదము. దానిబాధ ననుభవించవలసినపని ప్రజానీకమునకుఁ గలిగెను. పూర్వము పండితులొనర్చిన విమర్శనములలో సూచించిన భయమిప్పుడు ప్రత్యక్షమైనిలిచినది. ఈకష్టానుభవములను దొలగించు ప్రచారముసేఁత గ్రాంథికవాదుల విధియై యేర్పడినది.

కాలము వక్రించినప్పుడు మిత్రులుగూడ శత్రులగుచుండుట లోకానుభవము. గ్రాంథికవాదులుకొందఱు స్వమతవ్యతిరిక్తులై, కారణాంతరములవలన వ్యావహారికభాషావాదులుగను, నవ్యసాహితీప్రవర్తకులుగను మాఱుచున్నారఁట. తొలుతపిరుభావములందే నవ్యత నన

కరించుచున్నట్లును, క్రమక్రమముగా భాషయందుఁగూడ నవ్యతను బ్రయోగించుచున్నట్లును, వారిచరితము సూచించుచున్నది. ఆరంభమున భావకవులు తమ నవ్యభావములను విశుద్ధభాషయందు రచించిరి. అంతవఱకును తెలుఁగుతల్లికి ప్రమాదము వాటిల్లలేదు. కాని భావభేదముతో తృప్తిపడక భాషాభేదమునుగూడ సమర్థించు నవ్యకవులు ఇప్పుడు ముందంజవేయుచున్నారు. నవ్యసాహిత్య పరిషదుద్దేశములకై వెదకి మొన్న నొక కరపత్రమునుజూచితిని. దానిలోనిమాటలను మీకు వినిపింతును.

పరిషదుద్దేశములు :

నవ్యసాహిత్యసృష్టి. విమర్శనము. ప్రచారము. వచనవాఙ్మయమూ, సాధ్యమైనంతవరకు పద్యవాఙ్మయమున్ను వ్యావహారిక భాషలో నిర్మించడము.

పరిషత్కార్యక్రమము :

నవ్యసాహిత్య ప్రచారమునకు సభలూ, చర్చలూ, సమావేశములూ, ఉత్సవములూ ఏర్పాటుచేయడము; నవ్యగ్రంథ ప్రకటనము; 'ప్రతిభ' పత్రిక ప్రకటించడము; నవ్యపుస్తకభాండారమూ, నవ్యగ్రంథ విక్రయశాలా నెలకొల్పడము."

ఈ రచనలో దీర్ఘముల, 'డ ము' ల ప్రయోగాతిశయముదప్ప గ్రాంథికశైలికిని దీనికిని విశేషభేద మగపడదు. ఆ ప్రయోగములనవసరములని గ్రాంథికవాదులందురు. వాని యావశ్యకతనుగాని గాంభీర్యమునుగాని చూచితినిగాని నవ్యసాహిత్యపరిషత్తువారు విశదపఱుపరు. దానిలోని సౌలభ్యమేమో బోధపడదు. క్రమక్రమముగఁ గొంతకాలమున కీవర్గమువారు పద్యరచనయందు ఛందోనియమములకుఁగూడ అతీతులయినను విచిత్రముండదు.

భావకవుల భావములను వ్యక్తపఱుపవలసిన యవసరము లేదనియు చదువువారే తద్భావమునుభావించి యానందింపవలయునని యు భావకవుల మతమైనట్టు భావకవి విమర్శకులనుచున్నారు. భావకవులు తమ భావౌన్నత్యమును కృతులలోనేకాక గతులలోఁగూడ విశదపఱచి, వారిభావముల స్వభావమును భావించి పాఠకలోకము కృతార్థతఁగను

టకు వసతులేర్పడునంతదాఁక వారిమనోవృత్తి సంపూర్ణముగ దెలియదేని యితరులు విమర్శించుటకవకాశములు తక్కువ. భావములేని మాటలమూట కవిత్వమనిపించుకొనదు. కవిత్వములోనే భావ మిమిడియున్నప్పుడు, వారికవిత్వము భావముగలదియని తలంచి వదించుటెందులకు? అట్లు పేరిడుట యెందులకు? అది యట్లుండ, వారిభావముల సౌష్ఠవమెట్లున్నను, భాషారూపమును వికృతమొనర్పకుండవలయునని తెలుఁగుతల్లి పక్షమున వారిని వేఁడుదము.

ఒకప్పుడు మా బాలురకుఁ జదువుచెప్పుచుండిన పండితులొకరు, ప్రార్థనశ్లోకములను వ్రాసికొనివచ్చి యొకనాఁడీ ప్రార్థనశ్లోకమును పాఠము చేయుచుండిరి.

శ్లో॥ ఓం నమో వేంకటేశాయ
పురుషాయ మహాత్మనే
ప్రణత క్లేశనాశాయ
గోవిందాయ నమో నమః.

తాను వ్రాసికొనిన మాతృకలోని అచ్చుతప్పువలననో, తాను వ్రాసికొనినప్పటి ప్రమాదమువలననో, మూఁడవపాదమునందలి "క్లేశ" శబ్దములోని 'ల' కారమునుబోఁగొట్టుకొని, 'కేశ' యని వ్రాసికొని వచ్చెను. ఇది వేంకటేశ్వరస్తుతిగాన అనుభవమునుబట్టి యాచారమునుబట్టి 'కేశనాశాయ' అనువాక్యమే సరియైనదనిభావించి, ఆపంతులు పంతముతో నర్థము జెప్పుచుండెను. దృగ్గోచరముగాని క్లేశనాశము నూహింపలేక, కన్నులకగపడిన కేశనాశమునే వారు భావించిరి. భావకవులభావము లిట్లేయుండునాయని తలంచితిని. నాయూహ తప్పేయగుఁగాక. కల్వములోని యౌషధము మర్దనమున గుణవర్ధనమగునట్లు (కావ్యము) కవనములోనిభావము భావించుకొలఁది ఆనందమును గొల్పునదే భావింపఁదగినభావము. కావున భాషారాధకులగు నవ్యసాహిత్యప్రాపకులుగూడ మనతో నేకీభవించినట్టు మతప్రచారము సాగవలయును. మతముగాని

రాజకీయములుగాని ప్రచారముతో వృద్ధిఁబొందును. అయితే యీకా
మునననుసరించి ప్రచారముతో మనసారస్వతమును సంరక్షించుకొ
యుద్ధరింపవలయును. నవ్యకవులు కలహాపునో కలలోనిహాపునో వర్ణి
పనింపు. కవులు జాగ్రదవస్థలోనుండి ప్రతిభనువినియోగించి, ఊహ
నెగుర వేసి, అంద ఆనందపడునట్లుగూర్చెడు భావములే భావముల
భావములసౌష్ఠవసౌందర్యములు లేకున్న కావ్యము సొంపునింపదు. పూ
మెఱుంగులతో తృప్తిగొనదు. జీనగుజీనితో సమర్చఁబడక యుత్తమా
ము స్వారీమోదమును గూర్పదు. పసిఁడిలో పొదుపవలసినరత్నముల
ఇత్తడిలోపొదిపినచో నవి గౌరవమును విలువను గోల్పోవును. ఉత్త
భావములు ఉత్తమభాషతోడి సమతకొఱకు హాళినిఁబొందును. తద
స్తము జాలినిగొల్పును.

గ్రాంథికశైలిని మాటాడుట యెట్లు విపరీతముగానుండు
మాటలాడుధోరణినే గ్రంథములను వ్రాయుటగూడ వైపరీత్యమే
గును. వ్యావహారికశైలిలో వ్రాయఁబోయినచో పాదములబలవ
తగ్గిపోవుననియును, నవరసములొలికించుటకు వీలుగాదనియును, భా
ములు సుబోధములుగావనియును, వాడుకభాషవారి తాత్పర్యమ
ఈ యాశయములు క్రమములుగావని భారతాదిగ్రంథములే రుజు
వఱచుచున్నవి. మనపురాణములలోఁగాని నాటకములలోఁగాని విమ
గ్రంథములలోఁగాని యేభావములసొంపుతగ్గెను? ఏరసములోని రసవ
వితిగెను? భావమును రసమును ఒలికించుటకు కవితాచమత్కృ
యుండవలయునుగాని భాషాపేలవత్వము సహకారి కాఁజాలదు. ప్రస్తు
మున వాడుకభాషలో వ్రాసెడిపత్రికలను పుస్తకములను బఠింప నొ
విశేషము బయల్పడుచున్నది. వానిలో నొక్కొక్కవాక్యము ప్రత్యే
కమైన భాగముగా నేర్పడుచున్నది. ఏ భావమెంతవఱకు ముగిసెనో
యజాలము. వాక్యమునకు కూడికయుండదు. పాఠకుల కిదియొక కష్ట
సర్కారుల వాడుకపదములను అర్థము జేసికొనుటకు రాయలసీ

వారు క్రొత్తవ్యావహారికభాషానిఘంటువును సృష్టించుకొనవలసియున్నది. భావకవులును వాడుకభాషవారును కఠినపదములను వదలివేయుటలేదు. సంస్కృతపదఘటితసమాసములను గుప్పించియు, వాక్యమును 'నూ,' 'మూ' 'డము' లతో ముగించినచో వ్యావహారికభాష కాశైలిదాపుననుండునని వారి యూహగాఁబోలు. ఇదియెంత పొరపాటు!

ఏ భాషలోనైన కథకంటె భావసమృద్ధివలనను శైలీసౌష్ఠవము వలనను ఔచిత్యపోషణమువలనను గ్రంథమున కుత్కృష్టత, కీర్తివచ్చును. ఆంధ్రమున భారతము, తమిలమున (కంబన్) రామాయణము, హిందీలో (తులసీదాసు) రామాయణము, ఆయాభాషలలోని యితరగ్రంథములకంటె గౌరవమును బొందుటకదియేకారణము. కావున శైలిలో బిగువు, భావములో బలముగలరచనలను ధరించునంతకాలము తెలుఁగు జవరాలు అందమునఁ దీసిపోకుండును. 'దేశభాషలందు తెలుఁగులెస్స' "Telugu is the Italian of the East" అనుఖ్యాతను ఆంధ్రమునకుఁ దెచ్చినది గ్రాంథికభాషయే. కాన, దానినాదరించి తెలుఁగుతల్లిని ఆరాధించుట ఆంధ్రులపరమకర్తవ్యము.

కువలయానందసారవిమర్శనము.

(గతసంచిక తరువాయి)

వ్యాకరణ విద్యాప్రవీణ, ఉభయభాషాప్రవీణ,

ఆకెళ్ల శేషాద్రిగారు.

3. ఆక్షేపము.

ఆక్షేపాలంకార ద్వితీయభేదమునకు శ్రీ బులుసు వేంకటరమణయ్యగారు తమ కువలయానందసారములో నిచ్చిన లక్ష్యమును, తత్సమన్వయమును గమనింపుఁడు:

"కోప మొకింత లేక బుధకోటికిఁ గొంగుపసిండి, సత్యమా
రూపము, తారతమ్యము లెఱుంగు స్వతంత్రుఁడు, మానసప్రియా
టోపము లేని నిశ్చలుఁడిటుల్ కృతలక్షణుఁడై వెలుంగఁగా
ద్వాపరలక్షణుం డనఁగ నొప్పునొకో యమధర్మనందనున్.

ఇచట యుధిష్ఠిరుఁడు ద్వాపరలక్షణుఁడైనను, కాఁడని చెప్పనిషేధము బాధితమై కృతలక్షణత్వ మను విశేషమును చెప్పుచుండుట నిది యాక్షేపము."

ఇది తప్పు. ఈయలంకారమున నిషేధము వాచ్యమై యొక విశేషము వ్యంగ్యముగా నుండవలయును. పైపద్యమున 'కృతలక్షణత్వము' అనునది విశేషమనికదా వీరియాశయము! అది వ్యంగ్యముగా లేదు. పద్యమందలి 'కృతలక్షణుఁడై' అనుపదమువలన వాచ్యమగుచునే యున్నది. మఱియు నిచ్చట నిషేధము వాచ్యముగాఁగూడ లేదు. 'ద్వాపరలక్షణుండనఁగవచ్చునొకో' అనియున్నది కాని 'ద్వాపరలక్షణుండు కాఁడు' అను నిషేధము వాచ్యముగా లేదు. వాచ్యముకావలసినది వాచ్యము కాక పోవుటయు, వ్యంగ్యముకావలసినది వాచ్యమగుటయు నను దోషములతోఁ

గూడిన యీయుదాహరణమే వీరి కెట్లు దొరకెనో తెలియదు. వీరిగ్రంథ
మునకు మూలమగు కువలయానందమును బరిశీలించినచో వీరితప్పు
తెలియఁగలదు. చూడుఁడు:

"నిషేధాభాసమాక్షేపం బుధాః కేచన మన్వతే,
నాహం దూతీ తనోస్తాపస్తస్యాః కాలానలోపమః.
............దూత్యా ఉక్తౌ నాహందూతీతినిషేధో బాధితత్వా
దాభాసరూపః సంఘటనకాలోచిత కైతవవచన పరిహారేణ యథార్థ
వాదిత్వే పర్యవస్య న్నిదానీ మేవాగత్య నాయికోజ్జీవనీయేతి
విశేష మాక్షిపతి."

ఇందు 'నాహందూతీ (నేను దూతిని గాను)' అను నిషేధము
వాచ్యముగా నున్నది. 'ఇదానీమేవాగత్య నాయికోజ్జీవనీయా (ఇప్పుడే
వచ్చి నాయికను బ్రతికింపుము)' అనువిశేషము వ్యంగ్యముగా నున్నది.
'కువలయానందప్రకాశము' అనుపేర సంస్కృత కువలయానందమును
మిక్కిలి చక్కగా నాంధ్రీకరించిన కటికనేని రామయకవి యీయలంకారలక్ష్య
లక్షణములు సరసముగా వ్రాసియున్నాఁడు. చూడుఁడు:

"అనిరి నిషేధాభాసం
బను నాక్షేపం బటంచు భువిఁ గొందఱొగిన్
విను దూతి గాను నేత
త్తనుతాపము విలయకాలదహనుని బోలున్."

ఈపద్యము, మూలమునకు సరియైన యాంధ్రీకరణము.

4. తద్గుణము; అతద్గుణము.

ఇతరగుణసంబంధమునఁ దనగుణమును విడిచి యన్యగుణమును
స్వీకరించుట తద్గుణాలంకార మనియు, ఇతరగుణసంబంధమున్నను నాగుణ
మును స్వీకరింపకుండుట యతద్గుణాలంకార మనియు సిద్ధాంతము. తద్గు
ణమునకు, బు॥ వేం॥ ర॥ గారు,

“అనిమేషస్థితిమాన్చి చిత్తరపుఁజూపు... ... ...
మనుజేంద్రున్ భ్రమి యుంచుచుంతన రహిన్ మర్త్యత్వమున్ సంధిలెన్.”

అని యుదాహరించి, యింక దేవాంగనకు దేవత్వము పోయి మనుష్యత్వము కలిగినదని సమన్వయించియున్నారు. అదితప్పు. దేవత్వ మనుష్యత్వములు జాతులు కాని, గుణములు కావు. కావున వీరిచట భ్రమపడియున్నారు.

ఇంక నతద్గుణాలంకారమునకు వీరిచ్చిన యుదాహరణము చూడుఁడు:

“కరతలపీడనంబునను గందని చక్కని పూలచెండ్లు... ... ...”

ఇచటఁ గరతలపీడనముచేఁ బూలచెండ్లు కందిపోవుట యను గుణము పొందవలసియున్నను నట్లు కాకుండుటచే నిది యతద్గుణమని వీరి సమన్వయము. ఇది తప్పు. ఎచట నన్యగుణసంబంధమున్నను నాగుణమును స్వీకరింపని యట్లు వర్ణింపఁబడునో యచట నతద్గుణమని సిద్ధాంతముగదా!

“సంగతాన్యగుణానఙ్గీకారమాహురతద్గుణమ్.” (కువలయానందము.)

వీరియుదాహృతిలోఁ బూలచెండ్లకుఁ గందుట యను గుణ మితర గుణసంబంధమువలనఁ గల్గునది కాదు. కటికనేని రామయకవి పై రెండలంకారములకు నిచ్చిన యుదాహరణములు మిగుల సమంజసముగా నున్నవి.

5. లలితాలంకారచర్చ.

మూలములో నీలలితాలంకారమునుగూర్చి చర్చించుచు ‘ఈయలంకారము నిదర్శనాలంకారము కాఁగూడదా’ అని ప్రశ్నించి, నిదర్శనలోఁ బ్రస్తుతాప్రస్తుతములు రెండును గ్రహింపఁబడి యారెండిటికిని నైక్యము చెప్పఁబడుననియు, లలితమం దన్ననో యప్రస్తుతవృత్తాంతము మాత్రమే గ్రహింపఁబడును గాని ప్రస్తుతవృత్తాంతము గ్రహింపఁబడదు గాన నీయలంకారమునకును, ప్రస్తుతాప్రస్తుతములు గ్రహింపఁబడి

వాని నైక్య మారోపింపఁగాఁ గల్గు నిదర్శనకును భేద మున్నందున నీలలి
తము నిదర్శన యగుటకు వీలు లేదని సమాధానము చెప్పఁబడినది. పిమ్మట
విషయవిషయులగు ప్రస్తుతాప్రస్తుతవృత్తాంతములు గ్రహింపఁబడిన
పుడే ప్రవర్తించెడి నిదర్శనాలంకారము, విషయి యగు నప్రస్తుత
వృత్తాంతము మాత్రమే గ్రహింపఁబడెడి లలితాలంకారవిషయమున
గూడఁ బ్రవర్తించునెడల, భేద మున్నను భేదము లేనట్లు వర్ణించెడి యతిశ
యోక్తికూడ రూపకమే కావలసివచ్చుననియు మూలములోఁ జెప్పఁబడినది.
అతిశయోక్తిలో విషయిమాత్రమే చెప్పఁబడును. రూపకములో విషయ
విషయులు రెండును గ్రహింపఁబడి వానికైక్యము చెప్పఁబడును. విషయ
విషయులు రెండును గ్రహింపఁబడునపుడే ప్రవర్తించెడి యలంకారము
విషయిమాత్ర మున్నపుడుకూడఁ బ్రవర్తించునెడలఁ బైయతిశయోక్తి
విషయమునఁగూడ రూపకమే కావలసివచ్చునని యర్థము. ఈవిషయ
మున మూలమును, బు॥ వేం॥ ర॥ గారి యాంధ్రీకరణమును బరిశీ
లింపుఁడు:

'నాఽపి నిదర్శనా, ప్రస్తుతాప్రస్తుతవృత్తాన్తయోః శబ్దోపాత్త
యో రైక్యసమారోప ఏవ తస్యాః సమున్మేషాత్. యది విషయవిషయి
ణోః శబ్దోపాత్తయోః ప్రవర్తమాన ఏవాఽలఙ్కారో విషయిమాత్రోపా
దానేఽపి స్యాత్తదా రూపకమేవ భేదేఽప్యభేదరూపాయా అతిశయో
క్తే రపి విషయ మాక్రామేత్." (కువలయానందము.

"ఇత్యాది నిదర్శనయుఁ గాఁజాలదు. ప్రస్తుతాప్రస్తుతవృత్తాం
ములు రెండును వాచ్యములై యున్ననే నిదర్శన యగును. ఇచ్చటఁ బ్రస్తు
తము వాచ్యముకాదు. ఇచటఁ బ్రస్తుతము లేకున్నను, అప్రస్తుతమున్న
దున నిదర్శనాలంకారము కాఁగలదని చెప్ప వీలు లేదు. ఇట్లు చెప్పినచో
రూపకముకూడ నతిశయోక్తియందే యంతర్భవింపఁగలదు. చూడుఁడు
ఉపమానోపమేయముల కభేదము చెప్పిన రూపక మగును. "నీముఖమ
చంద్రుఁడు" అని యుదాహృతి. ఇచటఁ జంద్రముఖములకు భేదమ

న్నను అభేదము ఆరోపింపఁబడినది. కావున నిది సంబంధాతిశయోక్తియే యగునని చెప్పవలసివచ్చును." (కువలయానందసారము-పుట. 141.)

బు॥ వేం॥ర॥ గారి పై వ్రాఁతలో నర్థమే కనఁబడదు. అతిశయోక్తి కూడ రూపకమే కావలసివచ్చునని మూలములో నుండఁగా రూపకము కూడ నతిశయోక్తియే యగు ననుట యెట్లో! అదియు సంబంధాతిశయోక్తి యగునఁట! ఇది యేమి చిత్రమో!! మూలములో సంబంధాతిశయోక్తిమాట యేమున్నది? దీనినిబట్టి వీఁరిచ్చుట మూలము సరిగా నర్థముకాలేదని చెప్పవలయును.

మఱియు వీ రీ యలంకారచర్చను ముగించుచు, "అట్లనే యీ లలితము అసంబంధమున సంబంధము నారోపించు నతిశయోక్తియుఁ గాఁజాలదు." అని వ్రాసియున్నారు. అతిశయోక్తిలో నసంబంధ మున్నను సంబంధ మున్నట్లు వర్ణించుట యుండును గాని సంబంధ మారోపింపఁబడదు. ఇట్లు వ్రాయుట యలంకారశాస్త్రసిద్ధాంతవిరుద్ధము.

6. సమాసోక్తి.

ఉభయసాధారణవిశేషణ సమాసోక్తికి, బు॥ వేం॥ర॥ గారు,

"చేరువతోఁట యందు వికసించిన మావుల పూవుతావు లిం
పార వహించుచు న్మధువు లానుచు సోలుచు మెల్ల మెల్ల సం
చార మొనర్చుచుం గదిసి చయ్యన జార్చె సమీరబాలుఁ డా
పేరవరంపు నీలనిభ వేణుల గుబ్బలమీఁది పయ్యెఁటల్."

అని యుదాహరణ మిచ్చియున్నారు. సమీరబాలుఁ డనగా 'పిల్లవాయువు' అని యర్థ మనియు, ఇచట నప్రస్తుతమగు కామినీవిలాసవృత్తాంతము స్ఫురించుచున్న దనియు సమన్వయించియున్నారు. కాని 'సమీరబాలుఁడు' అనగా 'పిల్లవాయువు' అని యర్థము వచ్చినచో సరిపడును గాని 'సమీరమనెడు బాలుఁడు' అని యర్థము వచ్చినచో రూపకాలంకారము కావలసివచ్చును. 'బాలసమీరము' అని యనక 'సమీరబాలుఁడు' అని యనుటచే నిచట రూపకమే కవియుద్దేశ్యమా యనియు నాలోచింపవలసియున్నది.

'మోహముతో గుబ్బలమీఁదిపైఁటకొంగు లాగుట' అనునది యువకుఁడు చేయవలసినపని కాని బాలుఁడు చేయునది కాదు గాన నిచట రూపకాలంకారము సరసము కాదనియు, నందుచే 'పిల్లవాయువు' అను నర్థము చెప్పి సమాసోక్తియే యంగీకరింపవలయు ననియు,నందు రేని, యిట్టి క్లిష్టసమన్వయము కల పద్యము నుదాహరించుటకంటె మిక్కిలి స్పష్టమైన యుదాహరణము నిచ్చుట మంచిదని నాయూహ. కటికనేని రామయకవి చక్కని యుదాహరణ మిచ్చినాఁడు. చూడుఁడు:

"అతివల్గత్కుచభార మాకులకచం బాలోలహారాంశు మా
తతనృత్యన్మణికుండలాఢ్య మసకృత్పాణిప్రహారక్రమా
న్వితి మాస్విన్నముఖాబ్జ మాయతలసన్నిశ్వాసనై యొప్ప నీ
సతి నీసేవ యొనర్చుఁ బ్రేమనిధి నీసద్భాగ్యమూఁ గందుకా॥"

ఇచట బంతియాటను వర్ణింపఁగా, విపరీతరతి చేయుచున్న స్త్రీవృత్తాంతము వ్యంగ్య మగుచున్నది.

7. సమాసోక్త్యలంకార చర్చ.

సమాసోక్త్యలంకారమునుగూర్చి చర్చించుచు మూలమున,

"యథా ప్రస్తుతవిశేష్యేఽప్రస్తుత వృత్తాన్తస్యాన్వయాఽయోగ్యతా,తథైవ వాఽప్రస్తుతేఽపి జారాదౌ నాస్తి ప్రస్తుతవృత్తాన్తస్యాన్వయ యోగ్యతా. ఏవంచ సమప్రధానయోః ప్రస్తుతాప్రస్తుతవృత్తాన్తయో రన్యతరస్యావశ్య మారోపేఽభ్యుపగన్తవ్యే ప్రుతఏవ ప్రస్తుతేఽప్రస్తుత స్యారోప శ్చారుతాహేతు రితి యుక్తమ్."

అని వ్రాయఁబడినది. దీనిని గటికనేని రామయకవి మూలానుసారిగనే యాంధ్రీకరించి యున్నాఁడు. చూడుఁడు:

"ప్రస్తుతవిశేష్యమునం దప్రస్తుతవృత్తాంతంబున కన్వయయోగ్యత్వం బెవ్విధంబున లే దవ్విధంబుననె యప్రస్తుతంబైన జారాదికంబు నందుఁ బ్రస్తుతవృత్తాంతంబునకన్వయయోగ్యత్వంబు లేదు గావున సమ

ప్రధానంబులైన ప్రస్తుతాప్రస్తుతవృత్తాంతంబులలో నన్యతరంబున కన్య
తరంబునం దవశ్యం బారోపం బంగీకరింపందగియుండ ప్రస్తుతంబైన ప్రస్తు
తంబునందె యప్రస్తుతవృత్తాంతారోపంబు చారుతాహేతువని చెప్పుట
యుక్తంబు."   (కువలయానందప్రకాశము.)

ఇంక, బ్ర॥ వేం॥ర॥ గారి యాంధ్రీకరణము చూతము :

"సమాసోక్తియందుఁ బ్రస్తుతవృత్తాంతమే ముఖ్యము. అప్రస్తు
తము ముఖ్యము కాదు. సమాసోక్త్యుదాహరణములలో ప్రస్తుతవిశేష్య
మునం దప్రస్తుతమున కన్వయయోగ్యత కలదు. కాని యప్రస్తుతము
నందుఁ బ్రస్తుతమున కన్వయార్హత లేదు. కావునఁ బ్రస్తుతమునకుఁగల
ప్రాధాన్య మచట అప్రస్తుతమునకు లేదు. అచటఁ బ్రస్తుతమునందే య
ప్రస్తుతవృత్తాంతసమారోప ముచితము. అట్లొనరించినచే చమత్కారము
కలుగును."   (కువలయానందసారము. 125. పుట.)

ఈ వ్రాఁత కర్థ మేమో తెలియదు. ప్రస్తుతవిశేష్యమునం దప్రస్తు
తమున కన్వయయోగ్యత లేదని (అన్వయాయోగ్యతా) మూలములో
స్పష్టముగా నుండఁగా యోగ్యత కలదని వీరు వ్రాసియున్నారు. మఱియు
నొకటి ప్రధానము, వేఱొకటి యప్రధానమును గాక రెండును సమా
నములే యైనను నేదో యొకదానియందు మఱొకటి యారోపించితీర
వలసియుండఁగాఁ బద్యములో వినఁబడుచున్నందున నాప్రస్తుతమునందే
యప్రస్తుతము నారోపించుట న్యాయ్యమని మూలములోనుండఁగాఁ
బ్రస్తుతము ప్రధాన మనియు, దానియందే యప్రస్తుతము నారోపించుట
యుచిత మనియు వీరభిప్రాయపడుట తప్పు. ఈ వీరి వ్రాఁతనుబట్టి మూల
ము వీరికి సరిగా నర్థముకాలేదని స్పష్టము.

8. ఉల్లేఖము.

దీని మొదటిభేదమునకు,

"పెక్కుగతుల నుల్లేఖము
నొక్క పదార్థమునఁ జెక్కు రోలి నిలిపినన్."

అని లక్షణము వ్రాసి, "అనేకవిధధర్మములు కల వస్తువును, తత్తద్ధర్మాను సారముగ ననేకు లనేకరీతులను తలంచుట యుల్లేఖము,

ఉదాహృతి.—

చిలుకల చదువుల బఱులయి
*యటలకుఁ బానీయశాల లయి కోకిలమం
డలముల కామెత లయి వల
పులకు నిదానంబులగుచుఁ బొలిచెం దరువుల్. (కవిజనరంజనము)

ఇచటఁ దరువులు చిలుకలకుఁ జదువులబడులుగను, తేంట్లకుఁ బానశాలలుగను, గోకిలలకుఁ గామకలుగను, ఉన్నట్లు వర్ణింపఁబడినది" అని వేంకటరమణయ్యగారు వ్రాసియున్నారు.

పై యుదాహరణము సరిపడియుండలేదు. ఇచట ననేకు లనేకరీతుల నుల్లేఖింపలేదు.

చిలుకలు మొదలగువానికిఁ దరువులు, చదువులబడులు మొదలైనవిగా నున్నట్లు కవి చెప్పియున్నాఁడే కాని యనేకు లనేకరీతులుగాఁ దలంచి యున్నట్లు వర్ణింపలేదు. కాన నిది దీని కుదాహరణ మగుటకు వీలు లేదు. మూలమందలి యుదాహరణములో ననేకు లనేకరీతులఁ దలంచినట్లు స్పష్టముగాఁ గన్పట్టును. చూడుఁడు:

"గజత్రాతేతి వృద్ధాభిః శ్రీకాంత ఇతి యౌవతైః
యథాస్థితశ్చ బాలాభి ర్దృష్టః శౌరిః సకౌతుకమ్."

ఇచట శౌరి వృద్ధస్త్రీలచేతను, యువతీజనముచేతను, బాలికల చేతను, ననేకరీతులఁ జూడఁబడినట్లు స్పష్టముగా వర్ణింపఁబడినది.

9. అపహ్నుతి.

పర్యస్తాపహ్నుతి:—

దీనికి వేంకటరమణయ్యగారు "ప్రకృతధర్మం బితరస్థలార్థమైనఁ బర్యస్తయగు" అని లక్షణము వ్రాసి, "ఒకవస్తువుయొక్క ధర్మమును,

*'యటలకు' తప్పు. 'యళులకు' అని యుండవలయును.

ప్రస్తుతాతిరిక్తమగు వేఱొకస్థలమున నారోపించినఁ బర్యస్తాపహ్నుతి యగును.

> గరళము విషంబు కాదు భార్గవియె కాని
> ప్రజ లదేలనో మార్చిరే పలుకుచంద్రు
> విసపు మేతరి సుఖముగా మసలు; లక్ష్మి
> ముట్టినంతనె వెన్నుఁడు మూర్ఛఁబొందు.

ఇచట గరళమునందలి విషత్వము నచటఁ గప్పివైచి, యిందిర యం దారోపించుటం బట్టి యిది పర్యస్తాపహ్నుతి యగును." అని వ్రాసి యున్నారు.

పై లక్షణము కొంచెము దిద్దవలసియున్నది. ప్రకృతధర్మ మితర స్థలార్థమైనఁ బర్యస్తాపహ్నుతి" అను దానిని "ప్రకృతధర్మనిహ్నవ మితర స్థలారోపార్థమైనఁ బర్యస్తాపహ్నుతి" అని మార్పవలయును. ఇచటి మూలమును గమనింతము:

> "అన్యత్ర తస్యాఽఽరోపార్థః పర్యస్తాపహ్నుతిస్తు సః
> నాఽయం సుధాంశుః కిం తర్హి సుధాంశుః ప్రేయసీముఖమ్.

యత్ర క్వచిద్వస్తుని తదీయధర్మనిహ్నవః, అన్యత్ర వర్ణనీయే వస్తుని తస్య ధర్మస్యాఽఽరోపార్థః స పర్యస్తాపహ్నుతిః । యథా చన్ద్రే చన్ద్రత్వనిహ్నవో వర్ణనీయే ముఖే తస్యాఽఽరోపార్థః"

ఈ యలంకారమునఁ గటికనేని రామమకవి యాంధ్రీకరణ మెట్లు నిర్దుష్టముగ నున్నదో చూడుఁడు:

> "నిక్కువంబుగఁ దద్ధర్మనిహ్నవంబు
> నన్యమందున నారోపణార్థమైనఁ
> బరఁగుఁ బర్యస్త మనెడి యపహ్నవంబు
> శశి యితఁడు కాఁడు, శశిప్రియాస్యం బనంగ.

ఒకానొకటి యగువస్తువునందుఁ దదీయ ధర్మనిహ్నవం బన్యం బైన వర్ణనీయంబగు వస్తువునం దారోపార్థం బయ్యెనేని పర్యస్తాపహ్నుతి

యగును. ఇయ్యుదాహరణంబునందుఁ జంద్రునియందుఁ జాంద్రత్వనిషేధంబు వర్ణనీయంబైన ప్రియావదనంబునం దారోపార్థంబయ్యె."

10. విధి.

శ్రీ. బు॥ వేం॥ ర॥ గారు విధ్యలంకారమున కిచ్చిన యుదాహరణమును, తత్సమన్వయమును గమనింపుఁడు.

"నీవు మాటలు నేర్పి నెమ్మితోఁ బ్రోదిన
చిల్క చిల్కగుఁ జుమ్మి చిగురుఁబోఁడి!
నీవాట దిద్ది మన్నించి పెంచిన బర్హి
బర్హియౌఁ జుమ్మ శంపాలతాంగి!
నీ కొలంకునఁ జేరి నెక్కొన్న కోకంబు
కోకమౌఁ జుమ్మి చకోరనయన!
నీతోఁట మధుపాని నీటు గాంచిన యళి
యళియగుఁ జుమ్మ మత్తాళివేణి!
దైవబల మేటికి నొకింత తప్పనేని
ప్రాణబంధువు లైనను బగతు రగుదు
రింతి! యటుగాన వేగ నన్నేలుకొనుము
కాయజుఁడు నిర్జైకరుండఁ గాచువాఁడు.

ఇందుఁ జిలుక చిలుక యగునని చెప్ప నక్కఱలేదు. కాన రెండవ 'చిలుక' అనుపదము 'నీవు పెంచని చిలుక యథార్థమగు చిలుక కాదు. అది నీచమగునది' అను నర్థమును బోధించుచున్నది. ఇట్లే తక్కినపదముల విషయమునను గ్రహింపవలెను."

పై. యుదాహరణము, కూచిమంచి తిమ్మకవి రసికజనమనోభిరామమందలి మూఁడవయాశ్వాసమునఁగల 92 వ పద్యము. ఇందొకఁడు తాను బ్రేమించిన యువతితో "సుందరి! నీవు నన్నేలుకొననిచో నీవు పెంచిన చిలుక మొదలైనవియే నీశత్రువు లగును" అని చెప్పుచున్నాఁడు. ఇట్టిసందర్భములో "నీవు పెంచిన చిలుకయే మంచిచిలుక; తక్కిన

చిలుక నీచమగునది" అని వీరుచెప్పిన యర్థమెంతమాత్రము రా వీలులే దు. ఆపద్యమును జివరవఱకుఁ జదివినచో నేఁజెప్పినయర్థము బోధపడు చునే యున్నది. "'చిలుక, బర్హి, కోకము, అళి' అన్ననివి నీకు సంబంధు లగుటచే నిన్ను బాధింప వనుకొనుచుంటివి కాఁబోలు! అవి నీచేఁ బెంపఁ బడినను వానిస్వభావముచే విరహిజనబాధాకరములు కాకమానవు" అను నర్థము వ్యంగ్యము.

ఇంతే కాక యిచట మఱియొక చమత్కార మున్నది 'చిల్లగున్' అనుచోట 'చిల్లు + అగున్' అని విభజించినచో 'బాణమగును' అనియు నర్థము రాఁగలదు. కాన నీచిలుక, బాణమువంటి దగుననియు స్ఫురించు చున్నది. మఱియు 'బర్హి' అనఁగా 'దర్భ' అనియు నర్థము కలదు. దర్భ పట్టుకొనినచోఁ జేయి తెగును కాన నీనెమిలి, దర్భవలెఁ బ్రమాదకర మగు ననియు గమ్యము. ఇంక 'కోకము' అనఁగా 'తోఁడేలు' అనియు నర్థము గాన నీకోకము, తోఁడేటివలెఁ గ్రూరమగు ననియు వ్యంగ్యము. ఇంతేగాక 'అళి' అనఁగా 'తేలు' అనికూడ నర్థము గాన నీతుమ్మెద, తేలువంటిదగుననియు నిచట ధ్వనించుచున్నది. రసికాగ్రేసరుఁడగు కూచి మంచి తిమ్మకవి వ్రాసిన యీపద్యమున నింకను వ్యంగ్యశతములు స్ఫురిం చుట కవకాశ మున్నదేమో కాని, బు॥ వేం॥ ర॥ గారు చెప్పిన 'నీవు పెం చనిచిలుక నీచమగుచిలుక' అనునర్థము మాత్ర మెట్లును నిచట స్ఫురింప నవకాశము లేదు.

పై పద్యమును సరిగా నర్థము చేసికొనకపోవుటచేతనే వీరు విధ్యలంకారమునుగూర్చి వ్రాసిన క్లిష్టచర్చలోఁ గూడ నిట్లే పొరపాటుపడి యున్నారు.

11. అనుజ్ఞ.

అనుజ్ఞాలంకారమునకు, బు॥ వేం॥ ర॥ గారు వ్రాసిన,

"దోషమునను గుణంబది తోఁచియున్న
దానిఁ జెప్ప ననుజ్ఞయై తనరుచుండు."

అనులక్షణములో 'దానిఁ గోర ననుజ్ఞ' అనియున్నచో మూలానుసారిగ నుండెడిది. మూలముచూడుఁడు:

"దోషస్యాభ్యర్థనాఽనుజ్ఞా తత్రైవ గుణదర్శనాత్."

దీనికి సరియైన యాంధ్రీకరణమగు కటికనేని రామయ కవి లక్షణము చూడుఁడు:

"దానియందున గుణదర్శనానుభూతి
సమరు దోషార్థన మనుజ్ఞ యనఁగఁ బరఁగు."

12. ఉన్మీలితము.

గుణసామ్యముచే రెండువస్తువులకు భేదము కనఁబడక యొక్కటిగానే కనఁబడుట మీలితాలంకారము. రెండు వస్తువులు వేఱుగాఁ గనఁబడుచున్నను నారెండిటికి సాదృశ్యముండుటచే సందేహి యేవస్తువో యను విశేషము తెలియకపోవుట సామాన్యాలంకారము. పై మీలితాలంకారముండు స్థలములో నేదైన నొకకారణముచే భేదము తెలియఁబడినచో నది మీలితాలంకారప్రతిద్వంద్వి యగు నున్మీలితాలంకార మనియు, సామాన్యాలంకారస్థలమున విశేషస్ఫూర్తియైనచో సామాన్యాలంకారప్రతిద్వంద్వి యగు విశేషకాలంకార మనియు, కువలయానందసిద్ధాంతము. ఇట్లుండ, బు॥ వేం॥ ర॥ గారిచ్చిన యున్మీలితాలంకారలక్ష్యము చూడుఁడు:

"క్రొన్నెలతాల యుప్పరిగకొప్పుల నొప్పులు గుల్కు ప్రాయపుం
గన్నెలముద్దుమోములను గ్రాలెడుమేడలదారి నేఁగు నా
వెన్నెలఱేని నేర్పఱుప వేఱొకనేరుపు తోఁచమింగదా
వెన్నెలఱేనిలో నలుపు వేలుపుపెద్ద యొనర్చె గుర్తుగన్."

గుణసామ్యముచే రెండువస్తువులకు భేదము కనఁబడకపోఁగా నేదైన నొకకారణముచే వానిభేదము తెలియఁబడినచో నున్మీలితాలంకార మని సిద్ధాంతము. ఇందు 'ముఖములు, చంద్రుఁడు' అను వీని నైక్య మసంభవము. కావున నిది యున్మీలితాలంకార మెట్లును గాఁజాలదు.

ఉదాహరణ పద్యముల నితరగ్రంథములనుండి యేర్చి యిచ్చుట సుకరము కాదు. విగులఁ బరిశీలించి యీయవలయును.

కటికనేని రామయకవి యాంధ్రీకరణము చూడుఁడు:

"త్వద్యశోమగ్నమైన శీతాచలమును
దెలియుచున్నారు చలిచేత దివిజు లరయ."

కీర్తియందు శీతాచలము వేఱుగాఁ గనఁబడకపోఁగాఁ జలిచేఁ దెలియఁబడుచున్నదని చెప్పుటచే నిచట నున్మీలితాలంకారలక్షణము చక్కఁగా సమన్వయించుచున్నది.

13. ఏకావళ్యలంకారము.

"గృహీతముక్తరీత్యార్థశ్రేణి రేకావళి ర్మతా,
నేత్రే కర్ణాన్తవిశ్రాన్తే కర్ణా దోస్తమ్భదోలనౌ.

ఉత్తరోత్తరస్య పూర్వపూర్వవిశేషణభావః పూర్వపూర్వస్యోత్తరోత్తర విశేషణభావో వా గృహీతముక్తరీతిః. తత్రాద్యః ప్రకార ఉదాహృతః. ద్వితీయో యథా,

"దిక్కాలాత్మసమైవ యస్య విభుతా, యస్తత్ర విద్యోతతే... ..."

అని లక్ష్యలక్షణములు చూపఁబడినవి.

"ఉత్తరోత్తరస్య పూర్వపూర్వ విశేషణభావః" అనఁగా, 'ఉత్తరోత్తరము పూర్వపూర్వమునకు విశేషణ మగుట' అని యర్థము. మొదటి యుదాహరణము దీనికి సరిపడియే యున్నది. ఇఁకఁ బూర్వపూర్వము త్తరోత్తరమునకు విశేషణమగుటకు రెండవ యుదాహరణము సరిపడియున్నది.

ఇచట, బు|| వేం||ర||గారి యాంధ్రీకరణము చూచినచో వీరుపడిన వింతభ్రమ తెలియఁగలదు.

"ఎంతు రేకావళి యని గృహీతముక్త
రీతిచే నర్థఘటనల రీతి వెలయ.

ఉత్తరోత్తరమునకుఁ బూర్వపూర్వము విశేషణమైనను, పూర
పూర్వమున కుత్తరోత్తరము విశేషణమైనను గృహీతముక్తరీతి యనఁ
డును. ఆరీతిగ నర్థములు కూర్పఁబడునేని యేకావళి యను నలంకా
మగును.

మొదటిభేదమున కుదాహరణము:—

"తావులవెంబడిన్ దగిలి తార్కొనెఁ దేఁటులు, తేఁటి తెక్కలం
బోవక నాటెఁ బుప్పొడియు.........

ఇచట నుత్తరోత్తరములగు తేఁట్లు మొదలగువానికిఁ బూర
పూర్వములగు తావులు మొదలగునవి విశేషణములట్లు వర్ణింపఁబడినవి
ద్వితీయభేదమునకుదాహరణము:—

దేనివిభుత్వంబు దిక్సముయాత్మల
సమమగు నటఁ బ్రకాశముగనుండు
వాఁడెవండు..............."

ఇచట వీరిభ్రాంతి యేమనఁగా, మూలమందలి 'ఉత్తరోత్తరస
పూర్వపూర్వవిశేషణభావః' అనుదానికి 'ఉత్తరోత్తరమునకుఁ బూర
పూర్వము విశేషణ మగుట' అని యర్థ మనుకొనిరి. కాని మూలమంద
'ఉత్తరోత్తరస్య పూరపూర్వవిశేషణభావః' అను మొదటిభేదమున కుదా
హరణమగు 'నేత్రే కర్ణాన్తవిశ్రాన్తే'అనుచోట నుత్తరోత్తరమునకుఁబూర
పూర్వము విశేషణము కాలేదనియు, పూర్వపూర్వమునకే యుత్తరో
రము విశేషణ మైనదనియు వీరు గమనింపలేదు. ఇట్లే మూలమంద
లక్ష్యలక్షణములను సరిగా నర్థము చేసికొనకపోవుటచే రెండవభేదమున
బొరపాటు పడిరి.

ఒకవేళ మూలమందలి ప్రథమభేదమును వీరు ద్వితీయముగాను
ద్వితీయమును బ్రథమముగాను జెప్పి రనుకొంద మన్నను సరిపడుటలేదు
అట్లయినచో మూలమందలి ప్రథమభేదోదాహరణమును వీరి ద్వితీయ
భేదమునకును, మూలమందలి ద్వితీయమును వీరి ప్రథమమునకు

నుదాహరింపవలయును గదా! అట్లు చేయుక మూలములో నున్న ద్వితీయ భేదోదాహరణమునే యాంధ్రీకరించి, వీరును వీరి ద్వితీయభేదమునకే యుదాహరణముగా నిచ్చియున్నారు.

కనుక నిచట వీరు మూలము నర్థము చేసికొనకయే యాంధ్రీకరించియున్నారని చెప్పవలసి యున్నది.

14. అత్యుక్తి.

ఈ యలంకారమున మిథ్య యగుదానిని వర్ణించుట యుండును. కాని మిథ్య యగునట్లు వర్ణించుట యుండదు. వీరు లక్షణమున కర్థము వ్రాయునపుడు 'యథార్థము కాకున్నట్లు వర్ణించిన అత్యుక్తి యగును' అని పొరపాటు పడినది.

15. అవజ్ఞ.

కాశీఖండమందలి మైదవయాశ్వాసమునఁగల 311 వ పద్యము నీయలంకారమున కుదాహరణముగా నిచ్చి యందలి 'సుధాంధసులు' అను పదమునకు రాక్షసులని యర్థము వ్రాసినారు. సుధాంధసు లనఁగా దేవతలు; రాక్షసులు కారు.

16. ఉల్లాసము.

దీని యుదాహరణములో 'పునీత నగుదునని గంగ తలంచెన్' అని వీరు వ్రాసిరి. ఇది వీరి సొంతపద్యము కాఁబోలు ! ఇందలి పునీతశబ్దము వ్యాకరణదుష్టము. 'పూత' అని కావలయును గాని 'పునీత' అని యగుటకు వీలు లేదు. ఈపదమును శబ్దరత్నాకరము గ్రహించుటకూడఁ బొరపాటు.

17. మాలాదీపకము.

బ॥ వేం॥ర॥ గారీ యలంకారమున కిచ్చిన యుదాహరణమును, తత్సమన్వయమును గమనింపుఁడు:

"వసియించెను మన్మథుఁ డా
బిసరుహపత్రాక్షి చిత్తపీఠిక, నా మా

వనము కరము నీయందున
వసియించెను వేఱు మాట పలుకఁగ నేలా !

ఇచట 'వసియించె'నను క్రియ యొక్కటే ప్రస్తుతాప్రస్తుతములగు స్త్రీచిత్తపురుష చిత్తములందుఁ జెప్పఁబడుట దీపకమగును... ..."

పై పద్యములో 'వసియించెను' అనుపద మొక్కటే యున్నదా? రెండు పదము లున్నవి. వాక్యద్వయమునందును నన్వయించెడి పద మొక్కటే యున్నచోటనే దీపక మగును. రెండు వాక్యములందును వేఱు వేఱుగా నన్వయించుచున్న 'వసియించెను' అనుపదములు రెండు కల పద్యము నుదాహరణముగా నిచ్చుట యొక తప్పు. తామిచ్చిన పద్యమును సరిగాఁ జూచుకొనకుండ నందొక్కటే పదమున్నదని సమన్వయించుట మఱియొక తప్పు. కటికనేని రామయకవి యెట్లు నిర్దుష్టముగా నాంధ్రీకరించినాఁడో చూడుఁడు:

"దీపకైకావళీయోగదీప్తివలనఁ
దేజరిల్లును మాలికాదీపకంబు
మదనుచేతను మదిరాక్షిమదిని దాని
చేత నీయందునను స్థితి సేయఁబడియె."

ఈలక్ష్యంబునందు 'స్థితి'అను నీ యేకపదంబునకు "మదనుచేతను మదిరాక్షిహృదయంబునందు స్థితి సేయఁబడియె; ఆ హృదయంబుచేత నీయందు స్థితి సేయంబడెను" అని యివ్విధంబున వాక్యద్వయాన్వయంబు గలుగుటవలన దీపకంబయ్యె... ... ..."

18. ముద్రణస్ఖాలిత్యములవంటివి.

(1) అప్రస్తుతప్రశంసాలంకారము నందలి కార్యనిబంధన కిచ్చిన యుదాహరణపుసమన్వయములో "కావున నిది కారణనిబంధన యగుచున్నది." (పుట. 45.) అని తప్పు పడినది. "కార్యనిబంధన యగుచున్నది" అని యుండవలయును.

(2) అసంగత్యలంకారలక్షణమున కర్థము వ్రాయునపుడు "కార్య మొక్కచోటను కార్యము వేఱొకచోటను వర్ణించుట" (పుట. 60.) అని యున్నది. "కార్యమొక్కచోటను కారణము వేఱొకచోటను" అని యుండవలయును.

(3) మీలితాలంకార లక్ష్యసమన్వయములో "ఇచటి పదార్థములన్నియుఁ దెల్లని వగుటచేఁ గాంతలు నిండు వెన్నెలలో నొరులచేఁ దాఁకంబడినను దెలియఁజాలరని భేదభావము వర్ణింపఁబడియున్నది." (పుట. 103.) అని వ్రాయఁబడినది. ఇచట 'భేదభావము' అనటకు బదులు 'అభేదభావము' అని యుండవలయును.

(4) రూపకలక్షణములో 'విషయము విషయతాద్రూప్యయుక్తమైన' అనుచోట 'విషయితాద్రూప్య' అని యుండవలయును.

బ్రహ్మశ్రీ వేం॥ర॥గా రా యా యలంకారముల కితరగ్రంథములనుండి పద్యము నుదాహరణముగా నిచ్చినపు డా పద్య మాగ్రంథమునం దే భాగమునందలిదో, అందెన్నవపద్యమో కూడఁ జూపినచోఁ బాఠకులకు మిగుల నుపయుక్తముగా నుండెడిది.

ఇఁక వీరి వ్రాఁతలో వ్యాకరణము పాటింపఁబడినదో లేదో తెలియదు. ఒక్కొక్కచోట ద్రుతప్రకృతికములకుఁ దరువాతఁ బరుషములు వచ్చినప్పుడు సరళాదేశాదికము చేయుటయు, వేఱొకచోట సరళాదేశము చేయకుండుటయే కాక ద్రుతలోపము చేయుటయుఁ గాఁబడుచున్నది. చూడుఁడు!

ఇచటఁ బ్రస్తుతము.	47 పుట.	9 పంక్తి.
ఇచట ప్రస్తుతము.	47 పుట.	15 పంక్తి.

ఇట్లే వీరిచేతికి వచ్చినట్లు వ్రాయుటయే కాని, యొకనియమము లేదని స్పష్టీకరించు నుదాహరణము లెన్నియేని కలవు.

కాన నిది.	103 పుట.	18 పంక్తి.
కాన ఇది.	47 పుట.	12 పంక్తి.
అభేదము ఆరోపింపఁబడినది.	141 పుట.	21 పంక్తి.

ఇట్లు వ్యస్తపదముల సంధిలోనే కాక సమాసమున రెండు పద ములు కలియునప్పటి మార్పులనై తము వీరు చేతికి వచ్చినట్లు వ్రాయు చు వచ్చిరి.

కల్గునర్థద్వయము.	41 పుట.	3 పంక్తి.
ఉపకరించు ఊఋము.	83 పుట.	9 పంక్తి.
అగునంశము.	108 పుట.	4 పంక్తి.

బ॥ వే॥ ర॥ గారు పండితులు. వీరికీపాటివ్యాకరణవిషయములు తెలియక వ్రాసినారని నేను జెప్పుట లేదు. కాని తమవ్రాఁత నొక నియ మముతోఁ బోనిచ్చిన బాగుగా నుండెడినని నాయాశయము.

పై విషయములలో నేను జూపిన యనుపపత్తులు ఋజుదృష్టి తోఁ బరిశీలించుకొని యవి తమపొరపాటులే యైనచో వేంకటరమణయ్య గారు వానిని బునర్ముద్రణమున సవరించుకొని పాఠకుల కుపకారము చేయుదురుగాక యనియు, అందు నేనేమైనఁ బొరపాటులు వ్రాసినచో వానిని దెలుపుదురుగాక యనియుఁ గోరుచున్నాను.

మఱియు వీరు వ్రాసిన యీ యాంధ్రీకరణమును మూలముతో పాటు జోడించి విమర్శింపఁగల పండితు లెవరిచేనైనఁ బరిష్కరింపించికొని పిమ్మటఁ బ్రకటించిన యుక్తముగా నుండెడిదనియు, అట్లు చేసినచోఁ దమ కు మూల మెచ్చట నర్థము కాలేదో యచ్చటఁ దెలిసికొనుటకును, ఇతర గ్రంథములనుండి యిచ్చిన యుదాహరణములు సరిపడినవా, లేదా, యని విమర్శించుకొనుటకును, ఆంధ్రీకరణము మూలానుసారిగా నున్నదో లేదో పరిశీలించుకొని తప్పులు దిద్దుకొనుటకును, అవకాశ ముండెడి దనియు మనవి చేసికొనుచున్నాను.

గ్రంథస్వీకారము.

1. శ్రీవేంకటేశ్వరశతకము—మదనపల్లి కళాశాలయందు ఆంధ్ర
భాషోపన్యాసకులగు విద్వాన్ దర్భా వేంకటకృష్ణమూర్తి ఎం. ఏ. గారిచే
నేఁటి లోకవ్యవహారమునఁ గల దుష్టవర్తనములను గూర్చి రచింపఁబడి
శతకము. 'ఏమే వేళన్ నామది। కాయాసము సంఘటిల్లె నాయావేళన్
వేయుద్భవిలిన' పద్యసముదాయమని వీరి పీఠికయే తెలుపుచున్నది
ప్రపంచమునఁ గల మానవుల నున్నటులు వర్ణించితి మనియుఁ,దమ యుద్దే
శమెవరినిగాని తిట్టుటకొఱకుఁ గాదనియు వీరు శతకాంతమున వ్రాసియు
న్నారు. వీరి కవిత్వము సరళముగనున్నది. వీరందందు లోకోక్తుల నిమిడ్చి
చక్కగ వ్రాసియున్నారు. కాని కొన్ని సందర్భముల నవి శ్రుతికటువు
నున్నవి. ఈగ్రంథమునఁ గేవలము దోషోద్ఘాటనమేగాని గుణప్రశం
గన్పడదు. అది మఱియొక శతకమునఁ జేయుదురని తోఁచెడిని. శ్రీవేం
టేశ్వరాంకితము. మచ్చునకుఁ బద్యములు.

ఉ. ఇచ్చకముల్ రుచించునటు లింపగునే హితబోధ యింతయే
నిచ్చకు వచ్చినట్లు చరియించి నశించెదు దుష్టబుద్ధికిన్ ?
మెచ్చునె మేలి యౌషధము ? మెచ్చును గాక యపథ్యవస్తువుల్
హెచ్చుగ రోగి పాపము ఫలించెడు వేళల వేంకటేశ్వరా ?

ఉ. ఒక్కఁడు వ్రాయు గ్రంథము, మఱొక్కరి కబ్బు యశం, బదట్లకా
చక్కని సౌరభంబు వెదచల్లు సుమంబుల నెవ్వఁడెంచు ? న
మ్మక్క ! తదీయసౌరభము నంతయుఁ జక్క గ్రహించి వీచునా
తెక్కలి గాలినే కడు నుతింతురు గాకిల వేంకటేశ్వరా.

---

2. సేతుబంధమహాకావ్యము—దేవవ్రతచరిత్రాది మహాప్రబం
నిర్మాతలును, శ్రీవిజయనగరమహారాజావారి కళాశాలయం దాంధ్ర
గీర్వాణ పండితులు నైన శ్రీ మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారి

రచింపఁబడినది. ఇది మహారాష్ట్రప్రాకృతభాషలో ప్రవరసేనునిచే రచింపఁబడిన రావణవధ లేక సేతుబంధమను కావ్యమున కాంధ్రీకరణము. ఆచార్యదండియు, హర్షచరితోపోద్ఘాతమున బాణుఁడును దీనిని బ్రశంసించియున్నారు. ప్రవరసేన మహారాజు కాశ్మీరరాజో, వాకాటకవంశీయుఁడో నిర్ణయింపఁబడలేదు. పంచదశాశ్వాసయుతమగు మూలకావ్యమును బండితకవులగు గ్రంథకర్తలు గీతముల ననువదించిరి. వీరి భాషాభిమానము పాండిత్యము నందఱకు విదితము. ప్రతిఘట్టమునకును ముందందలి విషయము వచనరూపమున వివరింపఁబడినది. క్లిష్టమగు మూలము నిట్లాంధ్రీకరించి, వీరు కృతకృత్యులైరి. ఇందుఁ గొంతభాగ మిదివఱలోఁ బరిషత్పత్త్రికయందుఁ బ్రకటింపఁబడినది. శైలికై కొన్ని పద్యములు.

గీ. బాష్పసంక్లిన్నమయ్యును బంక్తికంఠ
వధసమాలోచనోద్భూతబహుళకోప
వహ్నిదుష్ప్రేక్ష్య మయ్యెనుఁ బ్రభుముఖంబు
చైత్రచండాంశు బింబంబు చందమునను. 1-43

గీ. ఎంతఁ జూచినఁ గనులకు వింతఁగొలుపు
నెంతవిన్నను వీనుల కింపునింపు
సుకృతపరిణామమునుం బలె స్రుక్కిపోని
సుఖకరంపర నీసెకు సొబగుదాని. 2-10

గీ. మూర్ఛఁదేరిన తటినైన ముగుద చిన్న
యూర్పు లలయించుఁ బల్మాఱు నుస్సురనుచు
నిస్సహాములైన యంగముల్ నిలుపలేక
సంతతశ్చ్యోతదధికాశ్రుసంతతులను
మునిఁగియున్న కనీనికల్ పొలుపుఁ జూప
మెల్లమెల్లన గనువిచ్చె మెలత యపుడు. 11-60

వీరి యాంధ్రీకరణమిట్లు కొన్ని తావుల సులభముగ నున్నను యొక్కొకచో టిప్పణి నపేక్షించుచున్నది. అందులకు దీర్ఘసమాస యుతంబగు మూలమే కారణమై యుండును.

గీ. భూరిదర్వీకరాభోగభోగవేష్టి
తాంబువేదండధవళదంతాగ్రమగుచు
సాగ్నిశరదగ్ధ కేసరసంనుజలధి
సింహసంఘాత సంకులశ్రీకమగుచు
గీ. ధూత పర్వత సంచయోత్తుంగశిఖర
పతిత మణ్యశ్మజాల సంభగ్న విద్రు
మంబు దరదగ్ధ విషధరౌఘంబు గరళ
పంకసమ్మగ్నవిహ్వలవారి గజము.

---

(3) ఉమాదర్శః (4) స్తుతికుసుమాంజలిః (5) సర్వసమవృత్తప్రభావః (6) కమలావిజయనాటకమ్. ఈనాలుగు గ్రంథములును గీర్వాణభాషయందు నివృత్తమహీశూరదేశీయసంస్కృతశిక్షాశాలోపద్రష్టలగు శ్రీ. సి. వేంకటరమణార్యులచేరచింపఁబడినవి. (Retired Inspector of Schools, Mysore). ఆంగ్లభాషాప్రాధాన్యము గలిగి దేశభాషలకును, గీర్వాణభాషకును సరియగు గౌరవము లేని నేఁటికాలమున నిట్టిగ్రంథములు సంస్కృతభాషలో రచియింపఁబడుట భారతదేశీయుల యదృష్టమనవచ్చును. ఇట్టి గ్రంథరచనము సంస్కృతభాషయందలి యభిమానమును, గౌరవమును సూచించును. ప్రథమగ్రంథము ఉమాదర్శము కె. ఏ. కృష్ణస్వామి అయ్యరుగారిచే నాంగ్లపద్యకావ్యముగ రచియింపఁబడిన Uma's Mirror అను గ్రంథమున కనువాదము. కలహభోజనుఁడగు నారదమహాముని పార్వతీపరమేశ్వరులఁజూడఁబోయి, తన సౌందర్యమును గనులారఁగాంచి సంతసించుటకై పరమేశ్వరు నొక యద్దమును వేఁడుమని పార్వతిని ప్రోత్సహించి తనదారినిఁ బోవును. నీనైజస్వరూపము భౌతికసాధనములకు గ్రహింపరానిదని పరమేశ్వరుఁడామెకుఁ దెలిపినను, పార్వతి యాగ్రహించి యతని యాజ్ఞను వడసి భూచక్రమంతయును గ్రుమ్మరి, తత్త్వజ్ఞానమును బొందెను. తత్త్వజ్ఞాన

మువలన స్వస్వరూపసాక్షాత్కారమును బొందినచో దుఃఖనివృత్తియు, సుఖావిర్భూతియుఁ గలుగునను వేదశాస్త్రార్థమును సామాన్యజిజ్ఞాసువుల కొఱకై కథారూపముగ రచించితిమని గ్రంథకర్తలు వ్రాసియున్నారు. ఈగ్రంథమున సంస్కృతానువాదమును నాంగ్లభాషాపద్యములును గూడఁ గలవు

స్తుతికుసుమాంజలియందు వేర్వేఱుదేవతలను గూర్చి వివిధవృత్తములలో రచియింపఁబడిన స్తుతులుగలవు. వానియందుఁగల యద్వైతమత తత్త్వములు వేదాంతరహస్యజిజ్ఞాసువులగు ముముక్షువుల కాత్మజ్ఞానము నొసంగునని హయవదనరావుగారు తమ పీఠికయందుఁ దెలిపిరి. ఆయా స్తవముల రచియించుటకుఁ గారణము ప్రస్తావనయందు గ్రంథకర్తలును దెలిపియున్నారు.

సర్వసమవృత్తప్రభావః— సంస్కృతభాషయందు ఛందోలక్షణములఁ దెలుపుగ్రంథములు విరళముగఁగలవు. వానియందలి విషయముల గ్రహించి, వివిధవృత్తములకు లక్షణములను నిర్వచించుటయే గాక యుదాహరణ శ్లోకములను గూడ సులభమృదుమధురమగు శైలిని గ్రంథకర్తలు రచించియున్నారు. గ్రంథాంతమునఁ బ్రస్తారముచేతను గణితవిధానముచేతను వృత్తసంఖ్యానిర్ణయము, నష్టవృత్తస్వరూప నిర్ధారణము, యతిస్వరూపము మొదలగువిషయములు వివరింపఁబడినవి. ఆయావిషయములు కేదారప్రణీతమగు గ్రంథమునకంటె మిన్నగనున్న వని శ్యామశాస్త్రిగారభిప్రాయ మిచ్చియున్నారు. అదెట్లున్నను,ఛందో విషయములఁ దెలియఁగోరువారి కీగ్రంథము మిక్కిలి యుపయోగకరము గ నుండుననుట నిర్వివాదము.

కమలావిజయనాటకమ్:—ఆంగ్లభాషాప్రపంచమునఁగల కావ్య రత్నముల నేర్చి సంస్కృతభాషలో ననువదింప మిత్రులు ప్రోత్సాహముచేయుటచే,సుప్రసిద్ధాంగ్లకవీశ్వరుఁడగు ఆల్ఫ్రెడ్ టెనిసన్ Alfred Tennyson రచించిన 'కప్' (The Cup) అను దుఃఖాంతనాటక

మును భారతీయనాటకరచనానుసారముగ సుఖాంతముగ మార్చి, యథోచితముగ నవరసాదులను మేళవించి, నూతనవిషయములను జేర్చి గ్రంథకర్త లీనాటకమును రచించిరి. ఈనాటకమయిదంకములు గలిగి పతివ్రతావిజయప్రధానమై ధర్మబోధకమై యున్నది. పంచమాంకమున స్వర్గలోకమున నాయికానాయకు లింద్రునిసభలో పునస్సమాగమము నొందుటయు, వారికింద్రాదులు దీవనలొసంగి వివాహ మొనర్చుటయు, వర్ణింపఁబడినది. పంచమాంకమున స్వప్నతత్త్వవిచారము, పుణ్యాపుణ్య ఫలవిచారము ప్రాచీనహైందవసంప్రదాయానుసారముగ వివరింపఁబడినవి. మూలమునఁగల పాత్రలనామధేయములును సందర్భోచితముగ మార్పఁబడినవి. గ్రంథకర్తలగీర్వాణభాషాభిమానము శ్లాఘనీయము మచ్చునకై రెండుశ్లోకములు.

బాల్యేక్రీడావిలాస స్తదను మతిహితా నీతివిద్యాసుశిక్షా
భోగే భావః సుఖేచ్ఛావివిధవిషయతో యౌవనే వస్తులోభః
భూగేహాపత్యభార్యా పశుమణిధనతో, వార్ధకే స్వాస్థ్యయోగో
దివ్యంసౌఖ్యం జనానాంభవతి తవకృపానుగ్రహాన్నిత్యమిత్థమ్.
నిశ్వాసస్తే సమీరో మధురరసభర శ్ఛాదయ త్యద్రిభూమిం
ఘాసైర్వ్రతైశ్చవప్రం కుసుమఫలభరై ర్గ్రామభూమిం సుసస్యైః
చేతోమోదం సమానం పశుఖగనరప్రాణినాం సంతనోతి
ప్రీత్యాసక్తం సమస్తం ఫలితపరిణయం దేవిమాం సంతనుష్వ.

(కమలావిజయమ్ అంక 4 శ్లో 5,6)

---

7. భారతీసుప్రబోధము---శతావధాని కావ్యకళానిధి పిసుపాటి చిదంబరశాస్త్రిగారిచే రచింపఁబడినది.

ఈ యిరువదియవశతాబ్దమున మనదేశమున మతసాంఘికాది విషయములఁగల్గిన నూతనపరిణామమును జూచి సహింపలేక తమహృదయావేదనమును గ్రంథకర్త లీశతకమున సీసపద్యములఁ వివరించియున్నారు.

సంఘసంస్కర్తల కిట్టి గ్రంథములు రుచింపకపోవచ్చును. ప్రాచీనహైందవ ధర్మోత్కృష్టత పలుతావుల నుగ్గడింపఁబడినది. పాఠకులు సహృదయులై పఠింతురుగాక.

సీ. పలుకులలోఁగల భావ మేదియొ కూడ
　　తెలియఁగక దోషంబు లెంచువారు
గొప్పవారల నెదుర్కొనుటచేఁ దమ కేదొ
　　గొప్ప యశం బనుకొనెడివారు
చెడుకార్యములు తాము చేయుచుఁ గూడదం
　　చని చెప్పువారిపైఁ గసలువారు
గుణదోషములను వాక్రుచ్చినప్పుడు తమ
　　కున్నదోషముఁబట్టి యుఱుకువారు
గీ. కటకటా నేఁడుబయలుదేఱుటను జేసి
ధర్మమును జెప్పుటయుఁగూడఁ దప్పెననుచుఁ
దోఁచుచున్నది మదిలోనఁ దుట్టతుదకుఁ
దేటి కనుఁగొనరే భారతీయులార.

---

8. సుయోధనశృంగభంగము అను ఘోషయాత్ర— మల్యాల జయరామయ్యగారిచే రచింపఁబడి శ్రీ శ్రీ శ్రీ జయపురాధీశ్వరులగు శ్రీ విక్రమదేవవర్మగారి కంకితము చేయఁబడినది. ఇందు పాండవులు ద్వైతవనంబున నుండ దుర్యోధనాదులచటికి గోసంరక్షణమను మిషచేఁ బోయి యట గంధర్వులచే నోడింపఁబడి పాండవమధ్యమునిచే విడిపింపఁబడుట మూఁడంకముల వర్ణింపఁబడినది. శైలి సులభము. సలక్షణమగు భాషనే రచించుట కవి యుద్దేశము. ఒండు రెండు విషయముల స్వతంత్రించి యుంచుట పీఠికయందుఁ దెలుపఁబడినది. గ్రంథమున కుపోద్ఘాతముగఁ బండితకవుల ప్రశంసావాక్యములు గలవు. కొన్నితావులఁ బాత్రముల సంభాషణము లనౌచిత్యమును దలపించుచున్నవి. గ్రంథమును సుయో

ధనశ్శృంగభంగ మనుటకంటె, ఘోషయాత్రయని మాత్రము పేర్కొను టయే సమంజసము. ముద్రణస్ఖాలిత్యములు పెక్కులుగలవు. వెల తెలుపఁ బడియుండలేదు.

---

9. శతకప్రబంధ హరిహరస్తోత్రరత్నాకరము — శ్రీ చాగంటి రామచంద్రరావుగారిచేఁ బ్రకటింపఁబడినది. ఇందు హరిహరుల మహి మనుగూర్చి పెక్కుప్రబంధములనుండి పద్యములీయఁబడినవి. ముద్రణ స్ఖాలిత్యములు పెక్కులు గలవు. ఇది గ్రంథమునఁ బ్రథమభాగము. మిగిలిన మూఁడుభాగములు ముందు ప్రకటింపఁబడును. ఈభాగముల ను భక్తులనుద్దేశించి కూర్చితిమని గ్రంథకర్తలు వ్రాసియున్నారు.

---

10. ఆధునిక విజ్ఞానం—కవి శ్రీ వసంతరావు వేంకటరావుగారు విజయనగరము మహారాజావారి కళాశాలలోని విజ్ఞాన శాస్త్రపండితులు ఆధునిక విజ్ఞానమను శీర్షికతో నిందు మూఁడు విషయములు చర్చింపఁ బడినవి. (1) సృష్టిరహస్యం (2) మంత్రాలు (3) చంద్రలోకయాత్ర- సంభావనపూర్వకముగ విజ్ఞానవిషయములను దెలియఁజేయుట కవియుద్దే శము. ఇది యాధునిక విజ్ఞానవిషయముల నామూలాగ్రముగఁ దెలియ పఱుచుట కుద్దేశింపఁబడిన గ్రంథముకాదు.ఇందుఁగ్వాచిత్కముగమూఁడు విషయములుమాత్రము వివరింపఁబడినవి. ప్రాచీనాధునాతన దృక్పథము లకుఁ గల యాంతర్యము పెక్కుమాఱు లుగ్గడింపఁబడినది. ఈగ్రంథ మొక కథాసంపుటి యనవచ్చును. శైలి యాధునిక వ్యావహారికము. సులభ మగు శైలిని నేఁటివిజ్ఞానవిషయముల బాలురకు బోధించుటకై గ్రంథకర్త లుపయోగింపవచ్చును. అంకులకు 'కరుకు గట్టికీవస్ఫులింగాలు గోల్పో యిన' 'అభీకరకీలావిర్భావంతో', ఆమహోజ్జ్వలతేజోపిత్తేపంతో' మొద లగునవి యుపయోగింపరాదు. గ్రంథకర్తలు విజ్ఞానవిషయములను సక్ర

మముగ వివరించిన బాగుండును. ఒకటిరెండు విషయములమాత్ర మిట్లు చర్చించిన యుపయోగము తక్కువ.

---

11. శ్రీ యోగానందము.—కవితావినోద అల్లంసెట్టి అప్పయ్య గారిచే రచింపఁబడినది. శ్రీమచ్ఛంకరభగవత్పాదుల యద్వైతసిద్ధాంతములననుసరించి సులభమగు పద్యములలోఁ బారమార్థిక విషయములు వివిధదృష్టాంతములతో వివరింపఁబడినవి. జిజ్ఞాసువుల యుపయోగార్థము టిప్పణియునీయఁబడినది. శ్రీ శ్రీ స్వామి యోగానందులవారి కృపావిశేషమునఁ బ్రచురింపఁబడుట శ్రీయోగానందమని గ్రంథమునకుఁ బేరువచ్చినది. గ్రంథము చక్కనిసులభశైలిని వ్రాయఁబడినది.

---

12. గాంధిచరిత్రము:— శ్రీమాన్ కోమాండూరి శఠకోపాచార్యులు ఎం.ఏ.బి.యల్.గారిచే రచింపఁబడినది. వెల 8 అణాలు.

గ్రంథకర్త లిదివఱలో తాతా, జవాహర్లాలు, సుభాషచంద్ర బోసు గార్ల జీవితచరిత్రములను రచియించుటయేగాక హె. జి. వెల్సు గారి ప్రపంచచరితము నాంధ్రీకరించియున్నారు. గాంధిగారి యాత్మకథ యాంగ్రథములోని కనువదింపఁబడియున్నది. కాని యందలివిషయములు 1921 సంవత్సరముతో నాఁగిపోవుటవలనను, అందుఁగేవల మాధ్యాత్మిక విషయములకే ప్రాముఖ్య మీయఁబడియుండుటవలనను, యీ గ్రంథ రచన మావశ్యకమయినది. ఇందు గాంధిగారి జీవితచరిత్రము సంగ్రహముగఁ దెలుపఁబడుటయేగాక వారేయేవిషయములకు ముఖ్యస్థానము నిచ్చియున్నారో, యవి సంపూర్ణముగ వివరింపఁబడినవి. వారి జీవితపద్ధతి మత సాంఘిక రాజకీయభావములు చర్చింపఁబడినవి. గాంధిగారి నిర్మాణ కార్యక్రమమున ముఖ్యసూత్రములగు సత్యాగ్రహము, ఖద్దరు, మద్యపాన నిషేధము, అహింస, గ్రామపరిశ్రమసంఘనిర్మాణము, అస్పృశ్యతా

నివారణము, హిందీభాషా పఠనములనుగూర్చి వేఱువేఱధ్యాయములనుబంధముగ నీయఁబడినవి. ఈగ్రంథమున నిదియే ముఖ్యభాగము. అంతఁ జర్చించిన విషయములు మహాత్ముని జీవితచరితమును నాశయములను మనకుఁ గరతలామలకముగఁ గనఁబఱచుచున్నవి. ఇట్టి గ్రంథము నేఁటిపరిస్థితులలో మిక్కిలి యవసరము. మహాత్ముల జీవితచరిత్రములే బాలబాలికల కున్నతాదర్శముల బోధించును. ప్రజాసామాన్యమున కాంగ్లభాషాపరిచయము లేకపోవుటచే నిట్టిగ్రంథము లమూల్యము లయినవి. గ్రంథకర్త లీగ్రంథమును రచించి యాంధ్రులకుఁ జాల నుపకార మొనర్చియున్నారు.

---

13. బాలవిజ్ఞానతరంగిణి:-6 వ తరంగము భూగోళవృత్తాంతము.
బ్రహ్మశ్రీ కూచి నరసింహము పంతులుగారు. [వెల 0-12-0.

వివిధవిజ్ఞానవిషయముల బాలురకు సులభరీతిని బోధపఱచుటకై వ్రాయఁబడిన గ్రంథమాల యందొక కుసుమము. గ్రంథకర్తలు సుప్రసిద్ధులు. పీఠికాపురపు హైస్కూలునఁ బ్రధానోపాధ్యాయులుగఁ బెక్కువత్సరములు పనిచేసియుండిరి. భూమియాకారము, పరివర్తనము, సాంద్రత, భూమిలోని వివిధపదార్థములు మొదలగువిషయములు గలవు. బాలబాలికల కత్యంతోపయోగకరము. శైలి యింకను సరళముగ నుండిన బాగుండును.

---

14. నానావిషయక విరచనములు:— బ్రహ్మశ్రీ కూచి నరసింహము పంతులుగారు. [వెల రు. 1-0-0.

ఇందు గ్రంథకర్తలు వివిధవిషయములను జేర్చియున్నారు. నాసీస, మాయచొక్కా, జీవపరిదేవనము, కాలమహిమ యనునవి ఖండకావ్యములు. గ్రంథవిభాగములు, విమర్శతత్త్వము, పాఠశాలలలోని తెలుఁగు భాషావిషయకములు. గురుశిష్యసంవాదముల ప్రాచీనా

ధునాతనపరిపాలనా పద్ధతులు, అర్థశాస్త్రసంప్రదాయములు మొదలగు వాని విషయమై సంవాదపూర్వకముగ గురుశిష్యులు చర్చించియున్నారు. మనము వీనినుండి పెక్కుసంగతుల గ్రహింపనగును. సాంఘికమత సంబంధమగు చర్చలును గలవు.

సీ. ఆ జనార్దనుపాలి కరుదెంచి వేల్పులు
బలిదానవుఁడు సేయు బాధలెల్ల
నెఱిఁగించి సన్నుతు లెంతయుఁ గావించి
మమ్ముఁ గటాక్షించి మనుపు మిపుడు
బలి యేలుచుండె నీ బ్రహ్మాండ మంతయు
వాని గర్వ మడంపవలయు నీవు
వామనమూర్తివై వలనుగా నాతని
నధ్వర కాలంబునందు భూమి
పత్త్రియము వేఁడి యీవిష్టపత్రయంబు
గొనుచు నాఖండలునకును గోర్కె మీఱ
నొసఁగవలె దేవ! యని తెల్పుచుండ నటకు
నేఁగుదెంచెను గశ్యపుఁ డింతితోడ. ౫౦౧

వ. వచ్చి కశ్యపమునీంద్రుం డమ్మహాత్ముని దేవతలచందంబునఁ బ్రార్థించినఁ గరుణించి, పుండరీకాక్షుండు నీకుఁ బుత్త్రుండనై జన్మింతునని వరంబిచ్చి, కశ్యపునివలన నదితిగర్భంబున వామనుండై పుట్టి, మఖసమయంబున నబ్బలీంద్రుని పదత్రయమాత్రధాత్రీతలంబు యాచించి, తనవిక్రమంబున లోకత్రయం బాక్రమించి, యసురనాథుని రసాతలంబున బంధించి, క్రమ్మఱని విశ్వపాలనాధికారంబు దేవేంద్రునకొసంగె, దాన విష్ణుండు త్రివిక్రముండనం బరఁగె, మఱియు ననేక మహామును లిచ్చోటఁ దపస్సిద్ధులైరి, యీసిద్ధాశ్రమంబున నేనుం దపంబు గావింపుచుందు నని పల్కుచుఁ గౌశికుండు రామలక్ష్మణసహితుండై తదాశ్రమంబు బ్రవేశించిన ౫౦౨

గీ. అచటిమునివరు లెదురుగా నరుగుదెంచి
గాధినందనుఁ బూజించి కరము వేడ్క
రవికులోద్భవులైన యారాఘవులకు
నతిథిసత్కారము లొనర్చి యభినుతించి. ౫౦౩

వ. పరివేష్టించి యున్న సమయంబున. ౧౦౪

సీ. వారణంబులతో నుదారమైత్రి యొనర్చి
తిరుగా మెలఁగు కంఠీరవములు
ధేనువర్గంబులపైని మక్కువఁ జూపి
జానొప్పు వ్యాఘ్రసంతానములును
లీలతో మూషకజాలంబులను గాంచి
లాలింపుచున్న బిడాలములును
తురగంబులను గూడి వరమోద మొప్పఁగాఁ
దిరుగుచున్నట్టి కాసరచయంబు
మఱియుఁ జెలువొందు జంతుసమాజములును
శుక పికాది విహంగమనికరములును
చారు పల్లవ ఫలయుక్తభూరుహములు
గలిగి వెలయు తపోవనిఁ గనుచు నృపులు. ౧౦౫

. రహిని దమలోన సహజవైరంబు విడచి
మెలఁగుచున్నవి యిచ్చోటిమృగము లెల్ల
కౌశికుతపోమహిమ యెన్నఁగా వశంబె
యనుచు నాశ్చర్యమందిరి యాత్మలందు. ౧౦౬

. అంత రఘువరుండు విశ్వామిత్రున కిట్లనియె. ౧౦౭

. సవనదీక్షఁ బూను సమయాన మౌనీంద్ర
సవనభుజులు చాల సంతసింప
సవనమునకు విఘ్నసంప్రాప్తి లేకుండ
నా శరాలిఁ ద్రుంతు నాసురాలి. ౧౦౮

. అని తెల్పఁగ మునినాథుఁడు
ఘనసంతోషమునఁ బొంగి క్రన్నన దీక్షం
గనియుండె నట నభోమణి
కనకప్రభ లొప్ప నపరకంధిని గ్రుంకెన్. ౧౦౯

వ. అంత రామలక్ష్మణులు సమయోచితంబులు దీర్చి, యారాత్రి పుచ్చి
మఱునాఁడు వేఁకడ లేచి, స్నానసంధ్యాద్యనుష్ఠానంబు లాచరిం
వై శ్వానరార్చనాయత్తుండగు విశ్వామిత్రుంగాంచి యిట్లనిరి. ౫౧

గీ. అనఘ మఘ మెన్నిదివసంబు లాచరింప
వలయుఁ దద్విఘ్నకారులు వచ్చునట్టి
సమయ మెద్ది యనన్ మునిసత్తముండు
పలుక కుండిన నచ్చటిపరమమునులు. ౫౧

సీ. కౌశికముని దీక్షఁ గైకొని యున్నాఁడు
గావున సమయంబు గాదు పలుక
నా అహోరాత్రంబు లాదరంబున మీర
లధ్వరరక్ష సేయంగవలయు
నని చెప్ప రాఘవు లతిదృఢచిత్తులై
బాణబాణాసనపాణు లగుచుఁ
గనురెప్ప వేయక కడుజాగరూకులై
రేబగల్ నిశ్చలరీతి యమర
ఖండనోద్యుక్తమతు లగుచుండి రంతఁ
గౌశికమునీంద్రుఁ డామ్నాయగదితసరణి
నవ్యఘృతసమిధాదికద్రవ్యములను
వీతిహోత్రార్పితములు గావింపుచుండె. ౫౧

గీ. యాజకముఖోక్తనిగమోక్తు లతిశయిల్లఁ
బావకజ్వాల లాకాశభాగమంట
హవ్యభుజులు మహానంద మందుచుండ
నధ్వరక్రియ రమ్యమై యమరుచుండె. ౫౧

వ. అంత నాఱవదినంబున, ౫౧

సీ. నీచాత్ములైన మారీచసుబాహులు
యాతుధానాలిసమేతులగుచు

సింహనాదంబులు సేయుచు సభమునఁ
దమమాయచే వారిదములఁ బన్ని
వేదికపై రక్తవృష్టిని గురియించి
క్రతువిఘ్న మొనరింపఁ గడఁగునపుడు
రాఘవుం డధికసంరంభుఁడై తమ్మునిఁ
గనుఁగొని చూడు మీదనుజుఁ గూల్తు
ననుచు మారీచుపైఁ బవనాస్త్రమేయఁ
దన్మహామారుతంబున దైత్యుఁ డుదటు
మాలి శతయోజనంబులు దూలి పాఱి
నీరధిని గూలె దేవతానికర మలర. ౧౦౧

ఉ. అంత రఘూద్వహుండు వెస నంబరభాగమునందు మంటల
త్యంతముఁ గ్రమ్ముచుండ ననలాస్త్రము గర్వితుఁడై సుబాహుడో
రంతర మంట నేయు వడి నగ్నిశిఖాగణదగ్ధుఁడయ్యె వాఁ
డెంతయు నార్చుచున్ రణమహాస్థలిఁ గూలెను వేల్పు లుబ్బఁగాన్.

క. పిమ్మట రాఘవుఁ డనిలా
స్త్రమ్ముఁ బ్రయోగించి దనుజసంఘమ్ముల నొ
క్కుమ్మడిఁ బుడమిం గూల్చెను
సమ్మదమున సురలు దమ్ముఁ జవల నుతింపన్. ౧౦౨

క. సకలాసురనికరంబులఁ
బ్రకటభుజాబల మెసంగఁ బరిమార్చి మహో
ధికుఁడై వెలిఁగెడు రాముని
నకలంకుని బొగడిరంత నమరులు మునులున్. ౧౦౩

వ. ఆసమయంబున, ౧౦౪

గీ. మఖము సంపూర్ణ మొనరించి మౌనివరుఁడు
గాధినందనుఁ డనఘు నిక్ష్వాకువంశ
భవుని నారామభద్రుని బహువిధములఁ
బ్రస్తుతింపుచు ముదమునఁ బలికె నిట్లు. ౧౦౫

క. నామఖమున్ రక్షించితి
వో మహనీయప్రతాపయుత ! నేఁటికి నా
కామితము గంటి కీర్తుల
చే మించితి నీవు నాకు శిష్యుఁడ వగుటన్. ౫౨౧

క. జనకునిశాసనమున నా
వెనుకం జనుదెంచి గురునివిధమున నన్నుం
గనుచును నేఁ బూనిన పని
కొనముట్టం జేసి తీవు గుణనిధి వగుటన్. ౫౨౨

.క నీపాదములకు దాసుల
మో పావనచరిత ! తాపసోత్తమ ! యనుకం
పాపర ! పాపరహిత ! మా
కేపనిఁ జెప్పిన నొనర్తు మింక నీయాజ్ఞన్. ౫౨3

క. కరుణాకటాక్షమున మము
నిరతముఁ గనుఁగొనఁగవలయు నీ వటులైనన్
సిరులును గీర్తులు మాకి
ద్ధరణిని జెన్నొందుచుండుఁ దాపసవర్యా ! ౫౨౪

క. నీదయఁ గాంచినవారికి
మేదినిలో శుభము లపరిమితముగఁ గలుగున్
గాదే గాధేయ ! మహా
వేదాఖిలశాస్త్రతత్త్వవిద్యానిపుణా ! ౫౨౫

ఆ. వె. అనుచు వినుతిఁ జేయ నంతరంగమునందు
సంతసమునఁ బొంగి సంయమీంద్రుఁ
డర్కకులవరేణ్యుఁడగు రామవిభుఁ జూచి
యనఘచరిత ! విను మటంచుఁ బలికె. ౫౨౬

సీ. ఘనపుణ్యమూర్తి యగు జనకుండు గావించు
సవనంబు గనుఁగొనఁ జనఁగవలయు

ముదముతో నిచ్చటి మునిగణంబులు నేను,
గానఁ దమ్ముఁడు నీవు కరము వేడ్క
మాతోడ నరుదెంచు మానుగా నచ్చట
గంధపుష్పాక్షతకలితధూప
దీపార్పితము దివ్యరూపంబు దుర్భర
మురుతరసార మక్ష్యన్నతంబు
నైన శివకార్ముకము గల్గు ననఘ! దాని
సంతతంబును బూజించు జనకవిభుఁడు
ధరణిఁ దద్దర్శనము మోదకరము గాన
మనము గనుఁగొంద మా విల్లు మనము చెలఁగ. ౧౨

క. నరపతు లందఱు నాగసుర
తరచాపము నెక్కు వెట్టఁ దలఁపుచు మిథిలా
పురి కేఁగి జనకపతిమం
దిరమునఁ జెన్నొందుచున్న దృఢచాపంబున్. ౧౨

గీ. కాంచి తచ్చారుతకు సంతసించి యహాక!
యంచుఁ దత్సన్నిధికి నేఁగుదెంచి, దాని
వంచి యెక్కిడలేక లజ్జించి మిగుల
వంచితుల మైతిమందు భాషించి మరల. ౧౨

వ. తమతమనగరంబులకుఁ జనుచుండుదురని చెప్పిన విని, రామలక్ష్మణులు తత్కార్ముకదర్శనోత్సుకులై యుండ, విశ్వామిత్రుండు దాశరథిసహితుండై మునిగణంబులు పరివేష్టింప వనదేవతల నుద్దేశించి, యోవన దేవతలారా! మీయనుగ్రహంబున నీయాశ్రమంబునఁ దపస్సిద్ధుండ నైతి, మీకుఁ గుశలం బగుం గావుత, మీ చేత ననుజ్ఞాతుండను గదా పోయివచ్చెద నని పలికి, కృతప్రయాణుండై జాహ్నవియుత్తరతటంబున హిమశైలంబుఁ గనుంగొని, ప్రదక్షిణంబు గావించి నమస్క రించి, యుత్తరాభిముఖుండై దూరపథంబరిగి, సూర్యాస్తమయంబగు

టయు శోణనదీతీరంబున సంధ్యాద్యనుష్ఠానంబు లాచరించి, యొక్క
మునివాసంబునం బ్రవేశించి కూర్చుండియున్న కౌశికమునీంద్రు
నచ్చటి మునిగణంబు లర్ఘ్యపాద్యాదివిధులం బూజింప, రామభ
ద్రుండు గాధేయసమీపంబుననుండి, యోమునివరా! యీరమ్యత
పోవనసమేతంబగు దేశంబెవ్వరి దెఱింగింపు మనిన నమ్మునీంద్రుండు
రాఘవున కిట్లనియె. ౧౩౦

క. నరవర! కుశుఁడను నొకఋషి
సురుచిరవైదర్భియందు సుతుల కుశాంబున్
వరమతి కుశనాభు నమూ
ర్తరజసు వసునామధేయుఁ దనరఁగఁ గనియెన్. ౧౩౧

క. సూనుల నొగిఁజూచి యతం
డో నందనులార! మీరలురుధర్మమతిన్
మానవుల నేలుచుండుఁడు
నా నలువురు జనకభాషణప్రముదితులై. ౧౩౨

సీ. కుశుఁడు కుశాంబుఁడు కౌశాంబియు కుశనా
భుండు మహోదయపురవరంబు
శాంతుఁ డమూర్తరజసుఁడు ధర్మారణ్య
మను వసువు గిరివ్రజనగరంబుఁ
బోఁగ రచించి రవ్వసువు నామంబున
వసుమతి యనఁగ నివ్వసుధ పరఁగె
నీపంచశైలంబు లీభూమిఁ జుట్టును
విలసిల్లు నీయైదుమలలనడుమఁ
దనరుచుండెడు మాగధీతటిని మగధ
దేశమునఁ బారుచుంట పృథ్వీశ! యిద్ధ
రిత్రి మాగధి యనఁగ సుక్షేత్ర యగుచు
వెలయు నిది వసుదేశంబు వినుము మఱియు. ౧౩౩

గీ. అనఘచరితుండు కుశనాభుఁ డనెడుపేర
నమరు రాజర్షి యచ్చరయగు ఘృతాచి

వలను మోదంబుతో గుణవతుల నతుల
మతుల రుచిరాకృతుల శతసుతులఁ గనియె. ౫౩౪

క. చపలోపమరుచులగు నా
నృపకన్యక లొక్కనాఁడు నిరుపమభూషా
తకనీయాంబరధరలై
యుపవనమునఁ జొచ్చి లీల లొప్పఁగ నచటన్. ౫౩౫

క. పటుతరవాద్యస్వనములు
ఘటియిల్లఁగ రాగతాళగతు లెసఁగంగా
నటనములు సేయుచుండఁగ
నట కనిలుఁడు వచ్చి వారి నరుదుగఁ జూచెన్. ౫౩౬

గీ. చూచి తమకంబుఁ జెంది, యో సుదతులార!
కడఁక మీరెల్ల నాప్రియకాంత లగుఁడు
సంతతామోదకరమైన జవ్వనంబు
నమరభావచిరాయువు లమరు మీకు. ౫౩౭

సీ. అనిన నవ్వుచు వార లాసమీరునిఁ జూచి
సకలభూతములందు సంచరించు
దేవతామూర్తివి నీ వెఱుంగనియట్టి
ధర్మముల్ గలుగునే తగనిమాట
లిటు వల్కఁజెల్లునే యేము మాతండ్రిని
సరకుసేయక కులాచారసరణిఁ
దప్పి నిన్ను వరింపఁ దగునె మాజనకుండె
మాకు దైవము గాన మమ్ము నెలమి
తండ్రి యెవ్వని కిచ్చు నాతండు మాకుఁ
బతి యనుచు నంద ఱొక్కసారె పలుక వినుచుఁ
గసలి పవమానుఁ డతిబలగాత్రములను
జొచ్చి భంజించి సరగ గుజ్జల నొనర్చె. ౫౩౮

గీ. అంత నక్కన్య లెల్లకు నరిగి సిగ్గు
వడుచు లోచనముల బాష్పవారి దొరుఁగఁ

దద్ద గుందుచునుండ నాత్మజులఁ జూచి
హృదయము మడలంగ కుశనాథుఁ డిట్టులనియె. ౧౩౯

ఆ. వె తనయులార! మీకతన మత్కులం బొప్పె
నేను సేయు సుకృత మిటు ఫలించె
చింత దొలఁగె ముదము చేరె మీసుగుణంబు
లార్యనుతము లగుచు నతిశయిల్లె, ౧౪౦

క. కరువలి మిము నందఱఁ గని
వరియింపుఁడటన్న నతని వారింపుచు వే
గిరపడకుండిన మీక్షమ
పరఁగన్ వినుతింప వశమె బ్రహ్మకునైనన్. ౧౪౧

సీ. క్షమ యలంకారంబు క్షమయు ధర్మంబును
క్షమయ మోక్షంబును క్షమ యశంబు
క్షమ సద్గుణంబును క్షమయు యజ్ఞంబును
క్షమయు దానంబును క్షమయు తపము
క్షమయందె వసియించు సకలజగంబులు
గాన క్షమావతులైన మీకు
క్షమ నన్యకన్యలు సరిగారటంచును
వేమఱు మన్నించి పీకుకొల్పి
రహి నమాత్యులతోడ మంత్రం బొనర్చి
దేశకాలపాత్రంబుల తెఱఁగు లెఱిఁగి
నాతనూజలఁ దగువరునకు నొసంగ
వలయు ననుచును వేఁడియుఁ బలికె నిట్లు. ౧౪౨

క. మదియును మునివరునకు సో
మదయును గంధర్వి చారుమతి పరిచర్యన్
ముద మొనరిచి తత్కృప బ్ర
హ్మదత్తుఁడను వానిఁ బడసె మానసపుత్రున్. ౧౪

గీ. బ్రహ్మదత్తుండు కాంపిల్యపట్టణమున
కరిగి జను లెల్ల దను మెచ్చ నవని నేలు
చుండెఁ గావున నమ్మహీమండలేశు
నకు నొసంగెద నూఱ్వుర నాదుహితల ౨౪౪

సీ. అని పల్కి బ్రహ్మదత్తుని వేగ రప్పించి
మన్నించి భానుసమప్రతాపుఁ
డగు కుశనాభుండు దగురీతి నూఱ్వుర
కన్యల నొసఁగిన క్రమముతోడ
నతఁడు వారికరగ్రహణము సేయంగన
క్కాంతుని కేల్సోఁకినంతలోన
న ప్పడంతుకలు కుబ్జాకృతిహీనలై
యలరుచుండిరి సుందరాంగు లగుచు
నాత్మజలఁ జూచి జనకుండు హర్షమొందె
తండ్రి గాఁగిటఁ జేరి రత్తనయ లెలమి
నల్లునిం గూఁతుల నరేంద్రుఁ డాదరించి
పంపఁగా వార లరిగిరి ప్రమద మెసఁగ ౨౪౫

వ. అనంతరంబు. ౨౪౬

క. తనయప్రీతిం బద్మజ
తనయుండగు కుశుఁడు తనదుతనయునకుఁ దగన్
దనయుఁడు గలుగకయుండిన
మనుమఁడు గలుగంగఁ దాను మఖ మొనరించెన్. ౨౪౭

క. ఒనరిచి కుశనాభుం గనుఁ
గొని తనయుఁడ గాధియనెడు కొమరుఁడు నీకున్
జనియించు నతనివలనన్
ఘనయశ మొందెదవటంచుఁ గౌతుక మొప్పన్. ౨౪౮

గీ. ఆ కుశుండు పంకజాసనలోకమునకు
నరిగెఁ బిమ్మటఁ గొన్నివాసరము లరుగ
నొసరఁ గుశనాభునకు గాధిజనవరుండు
పుట్టె నారాజమణి కేను బుట్టినాఁడ. ౫౪

క. నాకగ్రభగిని సత్యవ
తీకన్యక రుచికుసతి పతి మృతుఁడైనన్
శోకింప కతనివెంబడి
నాకమునకు నొడలితోడ నరుదుగ నరిగెన్. ౫౫

గీ. అరిగి సుకృతవశంబున ననఘచరిత
సత్యమయి సత్యవతి హిమాచలమునందు
కౌశికీనామధేయంబు గనిన దివ్య
నది యగుచుఁ బుట్టె జగము లానందమొంద. ౫౫

క. భగినీస్నేహమునఁ దదా
నగచెంత వసింతు నేఁ దపముసేయుచు నో
జగదవ! సిద్ధాశ్రమ మది
దగ నీకతనన్ మనోరథం బటఁ గంటిన్. ౫౫

క. శ్రీకరమగు కుశకులమునఁ
బ్రాకటముగ నుద్భవించి ప్రబలితిఁగానన్
నాకుం గౌశికనామము
లోకములో వినుతికెక్కె లోకస్తుత్యా! ౫౫

క. నీ వడుగు దేశవిధమును
మావంశసమాగతక్రమము దెలిపితి రా
జీవదళేక్షణ! యీవన
మావృతరక్షస్సమూహమై యిపు డుండెన్. ౫౫

ఉ. శీతమరీచి యింటఁ గడుచిత్రముగా నుదయించి దిక్చయం
భాతతచంద్రికావిశదమై దనరారఁగఁ జేసి చేతన

వ్రాతము లుల్లసిల్లఁగ నవారణలీల వెలుంగఁ జూచితే
యీతటి నర్ధరాత్రమగు నీవును దమ్ముఁడు నిద్రఁబొం డికన్. ౫౫

వ. అని పలికి మిన్నకుండిన మునులు సంతోషించి, విరించితుల్యుండగు
కౌశికుం బూజించి, తద్వంశసంభవమహీపతుల వినుతించి, తదగ్ర
యగు కౌశికిపావనచరిత్రంబు గణుతించిన సంతుష్టాంతరంగుండై
విశ్వామిత్రుండు నిద్రించె, రామలక్ష్మణు లాశ్చర్యమానసులై గా
నందనుం గొనియాడి శయనించి, రంతఁ గొంతసేపున కమ్మునివరుం
మేల్కని యుదితసూర్యుండునుంబోలె వెలుంగుచుఁ బ్రభాత సమయ
బున రామలక్ష్మణుల నుచితవాక్యంబుల మేలుకనిపి, వారలుందాను
దాత్తాలికానుష్ఠానకృత్యంబుల నిర్వర్తించి, పయనంబై గదలి, శో
నదిం దాఁటి, యామద్వయంబునకు దూరమార్గంబరిగిన ముంద
శీతలప్రవాహశీకరయుక్తంబును, కమలకైరవకల్హారాదిసుగంధ బం
రంబును మందగమనంబును మనోహరంబును నగు మలయమారుత
బభిముఖంబై శరీరంబులకు సోఁకిన నందఱు నానందితహృదయ
రవిందులై యున్నయెడ. ౫

క. నరవరసూనులు గాంచిరి
సరసిజకువలయపరాగసముదయసంగన్
గురుతరనిస్వనభృంగన్
తరలతరంగన్ లసత్పతంగన్ గంగన్. ౫

సీ. కని రామచంద్రుండు కౌశికుఁ గనుఁగొని
మునివర! గంగపావనచరితము
విన వేడుకయ్యెడు విబుధలోకాపగ
త్రిభువనంబులకు నేరీతి వచ్చె?
నిమ్మహావాహిని యిమ్మేట నద్భుత
గతిసాగరముతోడఁ గలసె నెట్లు ?
విశదంబుగా నాకు వినుతింపవలయు నిం
కీ వెఱుంగని వార్త లెందు లేవు

వరతపోధననిధివి సర్వజ్ఞమతివి
వత్సలత మమ్ముఁ బ్రోచుదేవతవు నీవు
గాన నిన్వేఁడితిని బుణ్యకథవచింప
ననిన రాముని కనియె నయ్యతివరుండు. ౧౧౮

క. గంగాపావనచరితము
రంగుగ నెఱిఁగింతు నీకు రఘువర్య! రణా
భంగపరాక్రమ! దీని వి
నంగలమనుజాలియఘము నాశమునొందున్. ౧౧౯

వ. అని పలికి, సమాహితచిత్తుండవై వినుమని మునిపతి యిట్లనియె. ౧౨౦

గీ. మేరుపుత్రికయైన మనోరమకును
తుహినభూధరవరునకుఁ దొలుత ఘటనఁ
జేసి, యాదంపతులకు సృజించె సుతుల
గంగ యుమ యన నిద్దఱఁ గమలజుండు. ౧౨౧

సీ. హిమవన్నగాధీశుఁ డేపారు ముదమునఁ
దనతనూభవలను మనుపుచుండ
నాతని చెంగటి కరుదెంచి వేల్పులు
నీ యగ్రసుత గంగ నేఁడు మాకు
నీయంగఁ దగు లోకహితముకై యని వేఁడ
గంగను సురల కొసంగ నదియు
దేవాళితో నమరావతి కేతెంచెఁ
దరువాత నయ్యుమ హరునిఁ గూర్చి
భూరితప మాచరింప నా భూధరేంద్రుఁ
డయ్యుమాకన్యభావంబు నాత్మ నెఱిఁగి
నిఖిలలోకేశ్వరుం డగు నీలకంఠు
నకు నొసంగెను జగము లానందమొంద. ౧౨౨

క. గంగామలకథలు వినఁ
గంగామలకుందతారకానిభయశ మ
బ్బంగద జనులకు సత్తతు
రంగోజ్జ్వల దివ్యధామ! రాఘవరామా! గీ. 3

వ. జనవరా! తరువాతి వృత్తాంతంబు చెప్పెద వినుము. పరిణయానంతరమునఁ బార్వతీపరమేశ్వరు లొక్కసమయంబున మదనశరదళిత హృదయారవిందులై, యనేకదివ్యవర్ష సహస్రంబులు సురతాసక్తులై యుండిన వారిశరీరంబులవెడలు తేజంబులవలన లోకంబుల కుపద్రవంబు వాటిల్లునని బ్రహ్మాదిదేవత లమ్మహాదేవుపాలికి వచ్చి సాష్టాంగదండప్రణామంబు లాచరించి, నిగమవచనంబుల వినుతించి, సురతంబుచాలించి తపంబుసేయుండని ప్రార్థించిన భవుండు కరుణించి, సురతంబుచాలించి, తనతేజంబు నమరుల వహింపుఁడని పల్కి, రేతఃపతనంబు చేసిన దానిం దేవతలయనుమతంబున భూమియుఁ బావకుండును బవమానుండును దాల్చినంత భవానియుఁ దనసంతానప్రయత్నంబున కంతరాయంబు గావించిరని యమరుల ననపత్యులుగా శపించి సకలమానవుల కనుభవపత్ని వగుమని భూదేవికి శాపంబొసంగిన సిగ్గువడి యింద్రాదిదేవతలు నిజనివాసంబులకుం జనిరంత ఫాలలోచనుండును, హిమవన్నగోత్తరశృంగంబునందు నియతుండై తపంబుసేయుచుండె, నటఁగొంతకాలంబునకు వేల్పులు మునిగణసమేతులై విరించికడకుం జనుదెంచి, సేనాపతిని సృజింపుమని ప్రార్థించిన నతం డగ్నిదేవు నారాధించుం డనుటయు, నమరు లట్లు గావించిన పావకుండును దనశరీరంబున వెలుంగుచున్నయా తేజంబు గంగయందు విడుచుటయు, గంగయు నాతేజంబుదాల్చి గర్భిణియై గర్భంబు దుర్భరంబైన నగ్నిదేవుననుమతి హిమవంతంబున నొక్కచోట శరవణంబున విడిన నందువలనఁ గుమారుండు జన్మించె, నచ్చటికిఁ గృత్తికలువచ్చి యక్కుమారునిచేత స్తన్యపానంబుచేయించి రతండు దేవసేనాగ్రేస

రుండై పార్వతీనందనుండును, గాంగేయుండును, పావకాత్మజుండును
శరజన్ముండును, సేనానియు, కార్తికేయుండును ననునామధేయంబు
లఁ బ్రసిద్ధుండయ్యె ననిచెప్పి యిట్లనియె. ౧౬౮

క. ధరలోనఁ గార్తికేయుని
చరితము వినునట్టి విబుధజను లుల్లమునన్
దిరమునఁ గోరిన కోర్కులు
కరమొందుచుఁ దుదిని ముక్తిఁ గాంతురు వత్సా. ౧౬౯

వ. మఱియు గంగావృత్తాంతంబు చెప్పెదవినుము, మిక్ష్వాకువంశసంభవుండ
గు సగరుం డశ్వమేధయాగదీక్షితుండై హయంబు విడిచిన నయ్యశ్వం
బునాఖండలుండు రాక్షసాకారుండై యపహరించిన,సగరతనయు లఱు
వదివేవురు తండ్రియానతి నశ్వాన్వేషణంబుసేయంబూని యెందునుం
గానక, రసాతలపర్యంతంబు భూతలంబు ద్రవ్వి యచ్చట నిమీలితన
యనుండై,తపోనిష్ఠాగరిష్ఠుండై యున్న కపిలుసమీపంబున నయ్యశ్వం
బుఁగాంచి, యమ్మహాత్ము నశ్వచోరుంగాఁ దలంచి, భర్జించి యతనికో
పాగ్నివలన భస్మీభూతులై,రంత సగరుండు దనపౌత్రుండగు నంశుమం
తు నశ్వంబు వెదకం బనిచిన నతండు పితృవర్గంబుజనిన మార్గంబున పా
తాళలోకంబున కరిగి యచట పితృభస్మరాసులంగని శోకించి,యచ్చో
టనున్న హయరత్నంబుఁగొనివచ్చి, సగరున కొసంగిన నతండు యా
గంబుసంపూర్ణంబుగావించె,నటఁగొంతకాలంబరిగిననంశుమంతుని పౌ
త్రుండగు భగీరథుండు తనప్రపితామహులకు నాకలోకనివాసంబు
గోరి, గోకర్ణక్షేత్రంబున విరించి నుద్దేశించి బహుసహస్రాబ్దంబులు
నియతాహారుండును నూర్ధ్వబాహుండునునై పంచాగ్నిమధ్యంబున
నుండి యుగ్రతపంబు గావించిన తపఃప్రీతుండై కమలజుండు వరం
బువేఁడుమనిన నారాజేంద్రుండు పితృభస్మరాసులమీఁద గగనగం
గం బ్రవహింపఁజేయుమనిన నట్లకాక యని గంగాపాతంబునకు భూత
లంబు సహింపఁజాలదు,కావున గంగాభరణంబునకు భుజంగాభరణుం

ప్రార్థించుమని చెప్పి బ్రహ్మ యంతర్హితుండగుటయు నా నృపాలుండు చంద్రశేఖరుం గూర్చి తపంబొనర్చిన నతని తపంబునకు మెచ్చి, యీ శానుండు ప్రసన్నుండై వియన్నదిం దాల్తునని వరంబిచ్చె, నంతగంగయు నాకాశంబుననుండి శివుని జటాజూటంబునందుఁ బడి, బలిసదనంబున కేఁతేర సంభ్రమించిన శంకరుండు కుపితుండై యమరనదిం గదలకుండ జటానివహంబున బాధించె. మరల నమ్మేదినీశ్వరుండు గంగాధరుం గూర్చి తపంబుఁ జేసిన గిరీశుండు కరుణించి బిందుసరోవరంబున విష్ణుపాదోద్భవను విడిచె, నందువలన నేడు ప్రవాహంబులు పుట్టె, నందు సప్తమవాహిని భగీరథు వెనుక వచ్చుచు జహ్నుయజ్ఞాయతనంబు ముంచిన జహ్నుండు కోపవహ్నిసమేతుండై గంగాప్రవాహంబు కడుపునిండఁ ద్రావి, సురమునీంద్రప్రార్థితుండై కర్ణరంధ్రంబులవలన నమ్మహానదిని మరల వెడలించె, నక్కతంబున గంగ జాహ్నవి యనం బరఁగె, తదనంతరంబ యవ్వాహిని సాగరమార్గంబున నాగలోకంబున కేఁగి సగరసుత భస్మరాసుల పయిం బ్రవహించిన సాగరులు స్వర్గనివాసులై, రంతఁ బితామహులును జనుదెంచి ప్రపితామహుల నాకనివాసులం జేసిన భగీరథుని చరిత్రంబు వినుతించి, తనలోకంబునకరిగిన నవ్విశ్వంభరానాయకుండు పితృవర్గంబునకు గంగోదకంబుల ధర్మోదకదానంబులు చేసి ప్రీతుండై తనపురంబునకు నేఁగి ధర్మమార్గంబునఁ బ్రజాపాలనంబు సేయుచు బహుకాలంబు రాజ్యసుఖంబు లనుభవించి త్రిదివంబునకరిగె, భగీరథసమానీతయగుటఁ జేసి గంగ భాగీరథి యనం బరఁగెనని చెప్పి, రామభద్ర ! గంగావతరణక్రమంబును వినిపించితి, నీకు భద్రప్రాప్తియగు, నీ గంగాప్రభావంబు వినినమానవులకు దురితంబులు దొలంగు మనోరథంబులు సిద్ధించు ననిపల్కిన. గి౬౬

సీ. రంగు మీఱు వియత్తరంగిణీ కథముని
 పుంగవుచే వినుటం గరంబు
పొంగుచుండెడు నంతరంగంబులో సుంద
 రాంగుండు సంగరాభంగవీర్యుఁ